www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
06 జూన్ 2023
సంపుటి:1 సంచిక:256


# విశాల భారతి
తెలుగు దినపత్రిక



## రాష్ట్రంలో మరో 8 మెడికల్ కళాశాలు

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- 34 కు చేరనున్న సంఖ్య
- మొత్తం సీట్ల సంఖ్య 10,000 చేరుకొనే అవకాశం

2 లో



## వికారాబాద్ జిల్లాలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే

రాష్ట్రంలో రాహుల్ గాంధీ రెండ్రోజుల పర్యటన కాంగ్రెస్‌లో ఉత్సాహన్ని నింపిందని వర్ధమాన పొలిటికల్ లీడర్, వికారాబాద్ రాజకీయాల్లో మచ్చ లేని కాంగ్రెస్ నేత, పీసీసీ జనరల్ సెక్రెటరీ పటోళ్ల రఘువీర్ రెడ్డి స్పష్టం చేశారు.

వివరాలు 2లో



# బాబాయ్ x అబ్బాయి

## అజిత్ పవర్, శరద్ పవార్ పోటా పోటీ రాజకీయం

## అసలైన ఎన్సీపీ.. నాదంటే నాదంటూ సవాళ్లు

## అజిత్ వెంటే మెజార్టీ ఎమ్మెల్యేలు

## పార్టీ అబ్బాయి చేతుల్లోకి వెళ్లే చాన్స్

**న్యూ ఢిల్లీ - విశాలభారతి :**
మహారాష్ట్ర రాజకీయం హీట్ పట్టిస్తోంది. అజిత్ పవర్ ఎన్సీపీని నిట్టనిలువుగా చీల్చిన విషయం తెలిసిందే. 30 మంది ఎమ్మెల్యేలతో కలిసి షిండే కు మద్దతు ఇచ్చారు. తాజాగా అతడి వద్దే మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నట్టు సమాచారం. అటు సీనియర్ పవార్.. ఇటు జూనియర్ పవార్.. ఎమ్మెల్యేల మద్దతు మాకుందంటే.. మాకుందంటూ ప్రకటనలు.. బల ప్రదర్శనకు సిద్ధం.. వెరసి మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పరిణామాలు క్లైమాక్స్ కు చేరాయి. పార్టీ నిలువునా చీలిన క్రమంలో బుధవారం కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తమదే అసలైన పార్టీ అని అంటున్న శరద్ పవార్ అజిత్ వర్గాలు ఎమ్మెల్యేల బల ప్రదర్శన కోసం ప్రత్యేకంగా సమావేశమయ్యాయి. బాంద్రాలో అజిత్.. వైబీ చౌహాన్ లో శరద్ అజిత్ వర్గాలు వేర్వేరు చోట్ల ఒకే సమయంలో బల ప్రదర్శనకు దిగడం విశేషం. వైబీ చౌహాన్ ఆడిటోరియంలో శరద్ వర్గం ఎంఈటీ బాంద్రాలో అజిత్ వర్గం సమావేశం అయ్యాయి. వీటికి ఒక్కొక్కరుగా శాసన సభ్యులు హాజరవుతున్నారు. కాగా తమకు 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అజిత్ వర్గం ఇప్పటికే ప్రకటించింది. రాజ్ భవన్ కు సమర్పించిన నివేదికలోనూ ఇదే విషయం చెప్పింది.


**ఎవరి బలం ఎంతో..**
2019లో జరిగిన ఎన్నికల్లో ఎన్సీపీ 54 స్థానాలు గెలుచుకుంది. ఇప్పుడు 53 మంది ఎమ్మెల్యేలున్నారు. ఈ లెక్కన అజిత్ వర్గం చెబుతున్న సంఖ్య పోగా 13 మంది ఉంటారు. చిత్రమేమంటే.. అజిత్ వర్గానికి ఉన్న బలమే 13 అని శరద్ వర్గం అంటోంది. ఈ క్రమంలో ఎవరిది పైచేయిగా ఉంటుందనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. కాగా వైబీ చౌహాన్ ఆడిటోరియంలో శరద్ వర్గం సమావేశానికి 13 మంది ఎమ్మెల్యేలే హాజరైనట్లు సమాచారం.

### ఎమ్మెల్సీలు ఎటువైపో..?

ఎన్సీపీ చీలిక వర్గమైన అజిత్ తమకు ఆరుగురుపైనే ఎమ్మెల్సీల మద్దతు ఉన్నట్లు రాజ్ భవన్ కు సమర్పించిన లేఖలో పేర్కొన్నారు. అంతాకక తమదే అసలైన ఎన్సీపీ అంటున్నారు. ఇక బుధవారం నాటి సమావేశానికి పీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నేతలు హాజరు కావాలని కూడా పిలుపునిచ్చారు.

### అజిత్ వైపే 28 మంది ఎమ్మెల్యేలు..

అజిత్ వర్గమే చివరకు అసలైన ఎన్సీపీగా తేలనున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఆయన ఏర్పాటు చేసిన సమావేశానికి 28 మంది ఎమ్మెల్యేలు హాజరైనట్లు కథనాలు వస్తున్నాయి. అంతేగాక ఐదుగురు ఎమ్మెల్సీలకు కూడా వచ్చినట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే అధికారికంగా సగంమంది ఎమ్మెల్యేలు పైనే అజిత్ పక్షాన చేరినట్లు స్పష్టమవుతోంది. ఒకవేళ సమావేశానికి రాకున్నా మద్దతు తెలిపే వారు ఉండొచ్చు. అంటే అసలైన ఎన్సీపీ అజిత్ పవార్ దే కానుంది.




# హైదరాబాద్ కు భారీ వర్షం

**- అధికారులకు కేటీఆర్ కీలక ఆదేశాలు**

**హైదరాబాద్ విశాలభారతి :** హైదరాబాద్ లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించడంతో మంత్రి కేటీఆర్ సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం వచ్చినందున అధికారులు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొంత కాలం క్రితం ప్రారంభించిన వార్డు కార్యాలయాల వ్యవస్థపై మంత్రి కేటీఆర్ బుధవారం (జూలై 5) సాయంత్రం సమీక్ష చేశారు. వర్షాకాలం వచ్చినందున అందరూ సిద్ధంగా ఉండాలని అధికారులను మంత్రి కేటీఆర్ ఆదేశించారు.
వారాంతం నుంచి హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన ఉందని, అంతర్గతంగా అన్ని విభాగాలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. పారిశుద్ధ్యం పరంగా కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశించారు. పారిశుద్ధ్య కార్మికులతో సమావేశాలు పెట్టుకొని వారికి మార్గదర్శకాలు సూచించాలని చెప్పారు. వారి సేవలకు అభినందనలు తెలపాలని సూచించారు. నగర పారిశుద్ధ్యం పరంగా మరింతగా మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపైన దిశా నిర్దేశం చేయాలని సూచించారు.
నగరంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. సమస్యలపై వార్డు కార్యాలయాన్ని సందర్శించిన పలువురితో తాము స్వయంగా ఫోనులో మాట్లాడామని అధికారులు చెప్పారు. వార్డు కార్యాలయం వ్యవస్థ పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. వార్డు కార్యాలయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలని మంత్రి వెల్లడించారు. వార్డుల పరిధిలో ఉన్న కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో సంబంధిత కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. స్థానికంగా ఉన్న మహిళా సంఘాలు, ఇతర సంఘాల సహకారంతో కూడా వార్డు కార్యాలయ వ్యవస్థకు బాగా ప్రచారం కల్పించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## తెలంగాణ, కేరళ హైకోర్టు సీజేలకు పదోన్నతి

**హైదరాబాద్ - విశాలభారతి :**
తెలంగాణ, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు పదోన్నతి లభించనుంది. సుప్రీంకోర్టు జడ్జిగా జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ను కొలీజియం సిఫార్సు చేసింది. ఉజ్జల్ భుయాన్ ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు సీజేగా ఉన్నారు. అలాగే సుప్రీంకోర్టు జడ్జిగా వెంకటనారాయణ భట్టిని కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం ఆయన కేరళ హైకోర్టు సిజేగా ఉన్నారు.



## పేకాట ఆడుతూ పట్టుబడ్డ రాజకీయ ప్రముఖులు

- పట్టుబడ్డ వ్యక్తులు ప్రముఖ రాజకీయ రియల్టర్లు
- కేసు నమోదు చేసిన పోలీసులు

వివరాలు 3 లో

# కిషన్ రెడ్డికి గ్రాండ్ వెల్‌కమ్

- స్వాగతం పలికిన ఈటల, బీజేపీ శ్రేణులు
- ఢిల్లీలోనే బండి
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో చర్చలు



**హైదరాబాద్ విశాలభారతి :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక్కరే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. సాయంత్రం తాను, బండి సంజయ్ కలిసి హైదరాబాద్ వస్తామని చెప్పారు. కానీ సాయంత్రానికే పరిస్థితి మారిపోయింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక్కరే శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోగా, తెలంగాణ ఎన్నికల కమిటీ నిర్వాహక ఛైర్మన్ ఈటల రాజేందర్ సహా రాష్ట్ర బీజేపీ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కానీ మొన్నటివరకూ బీజేపీ తెలంగాణ చీఫ్ గా ఉన్న బండి సంజయ్ మాత్రం ఢిల్లీలోనే ఉండిపోయారు. అదేంటి.. రాష్ట్ర బీజేపీ కొత్త బాస్, తాజా మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ఎందుకు కలిసి హైదరాబాద్ రాలేదని పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ మొదలైంది.
ఢిల్లీలోనే ఉండిపోయిన బండి సంజయ్ కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో సమావేశమయ్యారు. బండి సంజయ్ తో పాటు బీజేపీ నేతలు వేదిరే శ్రీరామ్, సంగప్ప రైల్వే మంత్రిని కలిశారు. కాజీపేట రైల్వే వ్యాగన్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు సహా తన నియోజకవర్గం పరిధిలోని రైల్వే ప్రాజెక్టుల గురించి చర్చించారు. కిషన్ రెడ్డి తో పాటు ఢిల్లీ విమానాశ్రయం వరకు వెళ్లిన బండి సంజయ్ చివరి నిమిషంలో తనకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ నుంచి ఫోన్ రావడంతో వెనక్కి వెళ్లినట్లు తెలుస్తోంది. బండి సంజయ్ గురువారం హైదరాబాద్ కు రానున్నట్లు తెలుస్తోంది.
జులై 8న వరంగల్ లో ప్రధాని మోదీ పర్యటన..
జులై 8న ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తెలంగాణలో పర్యటించనున్నారు. వరంగల్ లో రైల్ వ్యాగన్ తయారీ కేంద్రానికి ప్రధాని మోదీ భూమిపూజ చేయనున్నారు. 150 ఎకరాల స్థలంలో ఈ పరిశ్రమ రానుందని, రైల్వే ఓవర్ హాలింగ్ యూనిట్ అని తొలుత అనుకున్నాం. కానీ ప్రధాని వ్యాగన్ యూనిట్ పెట్టడానికి ఓకే చెప్పారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. వరంగల్ ను రైల్వే తయారీ హబ్ గా తయారు చేయబోతున్నాం. తెలంగాణ రాష్ట్రానికి ఇంత పెద్ద వర్క్ షాప్, తయారీ యూనిట్ రావడం ఇదే మొదటిసారి అన్నారు. నూతన జాతీయ రహదారులకు భూమి పూజ చేస్తారు

**జూలై 9న దక్షిణ భారత రాష్ట్రాల బీజేపీ ముఖ్య నేతల భేటీ**

ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ ఎయిర్ స్ట్రిప్ ద్వారా నేరుగా హెలికాప్టర్ లో అక్కడికి వచ్చి, భద్రకాళి దర్శనం చేసుకోనున్నారు. రైల్వే యూనిట్ ను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభిస్తారు. ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్ లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయడానికి రాష్ట్ర బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఆ మరుసటి రోజు (జూలై 9న) దక్షిణ భారత రాష్ట్రాల బీజేపీ ముఖ్య నేతల సమావేశం హైదరాబాద్ లో జరుగుతుంది. దక్షిణ భారత దేశంలో పార్టీని పటిష్ఠం చేయడం గురించి చర్చిస్తారు. మార్పులు చేర్పులు అన్నీ పార్టీ నాయకత్వం ఆలోచించే చేస్తుందని, పార్టీ ఆదేశించే ఏ పనినైనా నిర్వర్తిస్తామన్నారు కిషన్ రెడ్డి.



# రఘునందన్ రావు అరెస్టు

- గజ్వేల్ వెళ్తుండగా అదుపులోకి
- గజ్వేల్ లో కొన్ని రోజులుగా వివాదాలు..

**హైదరాబాద్ విశాలభారతి :** తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు లాయర్ ఫైర్ బ్రాండ్ నేత.. దుబ్బాక శాసన సభ్యుడు రఘునందన్ రావును పోలీసులు అత్యంత నాటకీయ పక్కీలో బుదవారం ఉదయం అరెస్టు చేశారు. బుధవారం ఉదయం గజ్వేల్కు వెళ్లేందుకు రఘునందన్రావు బయలు దేరారు. అయితే.. ఈ విషయాన్ని ఆయన చాలా గోప్యంగా ఉంచారు. కానీ ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆయనను దారి కాచి అదుపులోకి

..మిగతా 2 లో



## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

### పిల్లల అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపుతాం

రాచకొండ సిపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్

వివరాలు 2లో



# కేబినెట్‌లోకి వైసీపీ?

- ఆకస్మికంగా ఢిల్లీకి ఏపీ సీఎం జగన్
- ప్రధాని అమిత్ షాతో కీలక చర్చలు
- రాష్ట్ర నిధులకోసమేనంటూ లీకులు
- సడెన్ గా వెళ్లడంతో అనేక అనుమానాలు

**ఆంధ్ర ప్రదేశ్ - విశాలభారతి :**
ఏపీ సీఎం జగన్ ఆకస్మికంగా ఢిల్లీ టూర్ కు వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆయన రాష్ట్రానికి సంబంధించిన నిధులు అడిగేందుకే వెళ్లారంటూ వైసీపీ ప్రకటించింది. అయితే జగన్ మాత్రం కేబినెట్ లో కలవబోతున్నారంటూ జోరుగా ఊహాగానాలు వచ్చాయి.
ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన సుడిగాలి సమావేశాలతో ముగిసింది. ఉదయం బయలుదేరి ఢిల్లీ వచ్చిన ఆయన ముందుగా హోంమంత్రి అమిత్ షాతో 45 నిమిషాల సేపు సమావేశం అయ్యారు. తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసానికి వెళ్లారు. దాదాపుగా గంట సేపు ప్రధాని మోదీతో చర్చలు జరిపారు. ఆ తర్వాత కేంద్ర ఆర్థిక మంత్రి

..మిగతా 2 లో



# రఘునందన్ రావు అరెస్టు

మొదటిపేజీ తరువాయి

తీసుకున్నారు. ఇటీవల కొన్నాళ్లుగా గజ్వేల్లో అధికార పార్టీ బీఆర్ ఎస్ నేతలకు బీజేపీ నాయకులకు మధ్య తీవ్ర రగడ సాగుతున్న విషయం తెలిసిందే. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. కత్తులు కూడా దూసుకున్నారు. ఒకరిద్దరికి గాయాలు కూడా అయ్యాయి. ఈ నేపథ్యంలో గజ్వేల్లో శాంతి భద్రతల కోసం.. పోలీసులు అక్కడ కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. బీజేపీ నేతలపై ఉక్కుపాదం మోపారు. కేసులు పెట్టారు. లాఠీ చార్జి కూడా జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో రఘునందనరావు.. వారిని పరామర్శించేందుకు బుధవారం ఉదయం రహస్యంగా గజ్వేల్కు బయలు దేరారు. అయితే.. హకీంపేట ఎయిర్ఫోర్స్ స్టేషన్ వద్ద.. రఘునందన్రావు కారులో వెళ్తుండడాన్ని గమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హకీంపేట ఎయిర్ఫోర్స్ స్టేషన్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం రఘునందన్ను అల్వాల్ పీఎస్కు తరలించారు. దినిపై బీజేపీ స్పందించాల్సి ఉంది.

# కేబినెట్‌లోకి వైసీపీ?

మొదటిపేజీ తరువాయి

నిర్మలా సీతారామన్ తో సమావేశం అయ్యారు. అక్కడ్నుంచి నేరుగా ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుని తాడేపల్లి బయలుదేరారు. రోజులోనే కీలకమైన సమావేశాల్ని ముగించుకుని జగన్ ఢిల్లీ నుంచి బయలుదేరారు. అయితే ఏ ఏ అంశాలపై చర్చించారో స్పష్టత లేదు.

**రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చలు**

రాష్ట్రానికి సంబంధించినపలు అంశాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల విదేశీ పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటనలో అద్భుతమైన స్పందన వచ్చిందని అభినందనలు తెలిపినట్లుగా తెలుస్తోంది. సీఎం జగన్ వెంట ఎంపీలు విజయసాయి రెడ్డి, మిధున్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి.. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ చిదానందరెడ్డి... ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్‌లు ఉన్నారు. ఆర్థిక శాఖ ఉన్నతాధికారి కూడా సీఎం జగన్ వెంట ఢిల్లీ రావడంతో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అదనపు అప్పుల పరిమితి పెంపు వంటి అంశాలపై చర్చలు జరిపినట్లుగా భావిస్తున్నారు.

**ముందస్తు ఎన్నికలకు సహకరించాలని కోరారా ?**

సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో రాజకీయాలపైనా చర్చించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల ఓ ఉత్తరాది హిందీ చానల్ లో వచ్చిన సర్వేల ఫలితాలతో.. ఇప్పటికిప్పుడు ఎన్నికలకు వెళ్తే వైఎస్ఆర్‌సీపీకి మంచి అవకాశం ఉంటుందన్న అంచనాలతో.. ఐదు రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఆరో రాష్ట్రంగా ఏపీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించేలా సహకరించాలని ఆయన బీజేపీ అగ్రనేతలను కోరినట్లుగా చెబుతున్నారు. వారి వైపు నుంచి సానుకూల స్పందన వస్తే.. తదుపరి క్యాబినెట్ భేటీలో ముందస్తు ఎన్నికలపై సీఎం జగన్ సంకేతాలు ఇవ్వవొచ్చని అనుకుంటున్నారు.

**ఐదు రాష్ట్రాలతో పాటు ఏపీకి ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారా?**

ఎన్నికల సన్నాహాలను ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీ దాదాపుగా పూర్తి చేసింది. అభ్యర్థుల కసరత్తు కూడా పూర్తయిందని ఆ పార్టీ వరగాలు చెబుతున్నాయి. వైసీపీ క్యాడర్ మొత్తం చాలా కాలంగా ఇంటింటికి తిరుగుతున్నారు. సీఎం జగన్.. ప్రతి జిల్లాలోనూ సభలు పెడుతున్నారు. వారానికి రెండు, మూడు సభల్లో పాల్గొంటున్నారు. జగనన్న సురక్షా కార్యక్రమం ద్వారా కొత్తగా పథకాలు అందని వారందరికీ పథకాలు మంజూరు చేయబోతున్నారు. ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కారనికి అనేక ప్రయత్నాలు చేశారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటు వెళ్తే తమ సంక్షేమ పథకాలు ఓటింగ్ ఎజెండా కాకుండా పోతాయన్న ఆందోళనతో.. ప్రత్యేకంగా అసెంబ్లీకి మాత్రమే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నట్లుగా భావిస్తున్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే





**వికారాబాద్ - విశాలభారతి :**

రాష్ట్రంలో రాహుల్ గాంధీ రెండ్రోజుల పర్యటన కాంగ్రెస్‌లో ఉత్సాహన్ని నింపిందని వర్ధమాన పొలిటికల్ లీడర్, వికారాబాద్ రాజకీయాల్లో మచ్చలేని కాంగ్రెస్ నేత, పీసీసీ జనరల్ సెక్రెటరీ పటోళ్ల రఘువీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం సభతో కాంగ్రెస్ వేవ్ ప్రారంభమైందన్నారు. తమ వేగానికి కమలంతోపాటు కారు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. 4 వేల పెన్షన్ ప్రకటనతో రాష్ట్రంలో పొలిటికల్ సమీకరణలు మారిపోయాయని ఆయన పేర్కొన్నారు. పేదలకు, నిరుద్యోగులకు, మహిళలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందన్నారు. పార్టీ ఆదేశిస్తే రాబోయే ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి బరిలోకి దిగేందుకు సిద్ధమని పేర్కొంటున్న రఘువీర్ రెడ్డితో విశాలభారతి ప్రత్యేక ఇంటర్వ్యూ.

**తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ ప్రమాదకరమా..?**

తెలంగాణ సమాజానికి ప్రమాదకరంగా మారిన కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చింది. బీఆర్ఎస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు. ముఖ్యంగా రైతుల్ని అన్ని విధాలా మోసం చేస్తూ.. వారిని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోంది. హనుమకొండ వేదికగా 2023 ఎన్నికల పోరాట కార్యాచరణకు కాంగ్రెస్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో నిరుద్యోగులు, దళితులు, ఉద్యోగులు, మహిళలు ఇలా ఏ వర్గం సంతోషంగా లేదు. బీఆర్ఎస్ పాలనలో బాగుపడింది కేవలం కాంట్రాకర్లు, అధికార పార్టీ నేతలు మాత్రమే. ఆ పార్టీని సాగనంపాల్సిన సమయం వచ్చింది. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారు. ఈసారి ఎన్నికల్లో తమ పార్టీకి అండగా నిల్వడం ఖాయం.

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా..?**

202324లో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 సీట్లు గెలుచుకొని రాష్ట్రంలో అధికారాన్ని చేపడుతుంది. తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పాలనలో రైతులు, ప్రజలు, విద్యార్థులు, యువత అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గులాబీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విడనాడి కేవలం కుటుంబం దోచుకోవడానికి పరిపాలనను కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలో భూ కబ్జాలకు తెగబడుతున్నారు. ఎక్కడ భూమి కనపడ్డ దాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో దగాపడ్డ రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.

**ఖమ్మం రాహుల్ సభ విజయంలో మీ పాత్ర ఉందా..?**

రాహుల్‌గాంధీ ఖమ్మం పర్యటన పెద్ద విజయం సాధించింది. ప్రజలు తండోపతండాలుగా స్వచ్ఛందంగా తరలివచ్చారు. తనకు ములుగు నియోజవర్గానికి సంబంధించి బాధ్యతలు అప్పగించారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానం, ములుగు ఎమ్మెల్యే సీతక్క సహకారంతో తన బాధ్యతలను విజయవంతంగా చేపట్టాను. ప్రజలు వందల్లో వస్తారని ఏర్పాట్లు చేస్తే.. వేలాదిగా తరలివచ్చారు. ప్రజల మద్దతును చూసి ఆశ్చర్యపోయాం. బీఆర్ఎస్ హయాంలో ప్రజలు పీడనకు గురవుతున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే సాంత్వన చేకూర్చుతుంది. అంతకుముందు నిర్వహించిన రాహుల్ జోడో యాత్ర కూడా విజయవంతం అయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ బలం పెరుగుతుందనే దానికి ఇది సంకేతం. అంతకుముందు ఎల్బీనగర్, భూపాలపల్లి, రాజేంద్రనగర్, నాగర్ కర్నూల్ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించడంతో రేవంతన్న తనపై ఉన్న నమ్మకం, విశ్వాసంతో ములుగు బాధ్యతలు అప్పగించారు.

**కాంగ్రెస్ తొలి ఎజెండాగా వ్యవసాయమే ఎందుకు?**

9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో తీవ్రంగా నష్టపోయింది రైతులే. ముఖ్యంగా రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమా విషయంలో అధికార పార్టీ రైతులను మోసం చేసింది. తాము అధికారంలోకి వస్తే వీటిపైనే ప్రధానంగా దృష్టి పెడతాం. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన ఏజెండా. మోదీ, కేసీఆర్ జమానాలో ప్రస్తుతం వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులకు క్రమంగా సబ్సీడీలు ఎత్తేశారు. ఉచితంగా ఎరువులు ఇవ్వడం లేదు. రుణమాఫీ చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో విఫలమైంది. రైతులకు అన్యాయం చేయడంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండూ పార్టీ పాత్ర ఉంది. వారు ఢిల్లీలో ఒకలా..హైదరాబాద్ లో ఒకలా మాట్లాడతారు.

**కాంగ్రెస్ పార్టీలో విభేదాలపై మీ అభిప్రాయం..?**

కాంగ్రెస్ పార్టీ అనేది పెద్ద కుటుంబం. అయినా పార్టీలో ఉన్నవి విభేదాలు కాదు.. భిన్నాభిప్రాయాలు మాత్రమే. వాటిని చర్చించుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటాం. రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వైఫల్యాలపై కలసికట్టుగా పోరాడతాం. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**రాష్ట్రంలో బీజేపీ-బీఆర్ఎస్ బంధం నిజమేనా?**

బీఆర్ఎస్ అనేది బీజేపీకి బి టీం. వారి మధ్య ఉన్న అవగాహన అందరికి తెలిసిందే. కవిత అరెస్ట్ విషయంలోనే అది స్పష్టమైంది. తాజాగా బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ బండి సంజయ్ మార్పుతో అది నిజమని నిరూపితమైంది. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యే.

**వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో మీ పాత్ర?**

వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌ను రేసు గుర్రంలా పరిగెత్తించడమే తన లక్ష్యం. మా కుటుంబం ముందునుంచి ప్రజలకు అండగా నిలిచేవారము. తాను పైసలు సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి రాలే. పేదలకు సేవల చేయడం తనకు సంతృప్తి నిస్తుంది. పార్టీలకు అతీతంగా ఎవరైనా అర్ధరాత్రి అయినా ఫోన్ చేసినా తాను స్పందించి ఆపదలో ఉన్నవారికి సాయంగా నిలబడతాను. ఏ అధికారం లేకపోయిన పేదల పక్షాన అనేక పోరాటాలు చేసిన. ధోర్నాల బ్రిడ్జి విషయంలో దీక్ష చేస్తే అధికార పార్టీ మెల్కొన్న ఇప్పటికీ ఆది అసంపూర్ణంగానే మిగిలింది. కాంగ్రెస్ అధికారంలో వస్తే దాన్ని పూర్తిచేస్తం. జిల్లా రాజకీయాల్లో తమ కుటుంబానికి ముందునుంచి మంచి పేరుంది. దాని నిలబెట్టడమే తన కర్తవ్యం. జిల్లా పరిధిలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ విజయం పక్కా.

**తాండూరు టికెట్ రేసులో ఉన్నారా...?**

తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 9 సార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఇప్పుడున్న ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్ నుంచి గులాబీ పార్టీలో చేరిండు. మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ నేపథ్యం నుంచి వచ్చినవారే. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం తీవ్రంగా వెనుకబాటుకు గురైంది. అభివృద్ధి పనులకు నోచుకోలేదు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే ఇప్పటికి కనిపిస్తుంది. రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం తాత్సారం చేస్తుంది. దీంతో సాగునీరు లేక రైతులు అరిగోస పడుతున్నారు. పార్టీ కార్యకర్తగా తనకు అప్పగించిన పని చేయడం తన కర్తవ్యం. రేవంతన్న నమ్మితే, అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా పోటీలో ఉంటా. ధర్మయుద్ధంలో అందరిని సమన్వయంతో కలుపుకు పోతూ.. అధికార పార్టీ నేతల అవనీతి, బెదిరింపు, సెటిల్మెంట్ రాజకీయాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టి బీఆర్ఎస్ పార్టీని మట్టికరిపిస్తా.

- 'రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయం.
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది. పార్టీ ఆదేశిస్తే తాండూరు ఏంటీ రాష్ట్రంలో ఎక్కడినుంచైనా పోటీకి సిద్ధం.
- అధికార పార్టీ ఎన్ని బెదిరింపులకు.. ప్రలోభాలకు గురిచేసినా తన మెడపైనుంచి మూడు రంగుల జెండా మార్చేదే లేదు.
- అధికారంలోకి వచ్చాకా సీఎం ఎవరనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుంది. తాను మాత్రం రేవంత్ రెడ్డన్నను సీఎంగా చూడాలని ఉంది.
- కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు సహజం. పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యానికి అది సంకేతం. అయినా అవన్నీ నేతల మధ్య ఉన్న అభిప్రాయభేదాలు మాత్రమే. తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనకు తెరపడే సమయం అసన్నమైంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించాలి.

**చివరగా పటోళ్ల రఘువీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విశాలభారతి ప్రతినిధి**

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

- పిల్లల అక్రమ రవాణా చేసేవారిపై ఉక్కుపాదం మోపుతాం
- రాచకొండ సిపీ డిఎస్ చౌహాన్ ఐపిఎస్

**హైదరాబాద్విశాల భారతి:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లితండ్రుల వద్దకు చేర్పించడం, అనాధలకు పునరావాసం కల్పించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ తొమ్మిదో సమన్వయ సమావేశం నేరేడ్ మెట్ లోని రాచకొండ కమిషనరేట్ ఆఫీస్ లో నిర్వహించారు. అనంతరం డిఎస్ చౌహాన్ ఐపిఎస్ గారి చేతుల మీదుగా ఆపరేషన్ ముస్కాన్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా, తప్పిపోయిన చిన్నారుల వివరాలను సేకరించి వారి ఫోటోలు కలిగిన ఆల్బమ్ ను రూపొందిస్తారు. ఈ వివరాలతో ప్రత్యేక టీమ్‌లు కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్టాండ్ లను, జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు, చౌరస్తాలు, నిర్మాణ స్థలాలు, హోటళ్లు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లను తనిఖీ చేయడం జరుగుతుంది. వెట్టి చాకిరిలో ఉన్న బాలబాలికల విముక్తి కోసం కూడా ఈ ప్రత్యేక టీమ్‌లు పని చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.. హాయిగా బడిలో చదువుకోవాల్సిన పిల్లల బాల్యాన్ని చిదిమేసే పిల్లల అక్రమ రవాణా మరియు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి పోలీసు శాఖ తరపున గట్టి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం ఎన్నో దాడులు నిర్వహించి ఎంతో మంది పిల్లలను రక్షించామని, ఎన్నో కేసులు నమోదు చేశామని కమిషనర్ తెలిపారు. పిల్లల అక్రమ రవాణా మరియు బాల కార్మికులుగా పిల్లలను నియమించుకుని వారి చేత పని చేయించుకునే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టడానికి ఒక ఎస్.ఐ, నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు కలిగిన మఫ్టిలో ఉండే ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతీ టీమ్‌లో ఒక మహిళా సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ తనికీల సందర్భంగా గుర్తించిన పిల్లల ఫొటోలతో కూడిన సమాచారాన్ని చైల్డ్ ట్రాక్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్ లో గుర్తించి స్వాదీనం చేసుకున్న పిల్లలను 24 గంటలలోపు ఆయా జిల్లాల్లోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తామని, చైల్డ్ వెల్ఫర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తామని, సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతామని, దొరికిన పిల్లల్లో ఎవరైనా వ్యసనాలకు గురైతే వారిని డి అడిక్షన్ కేంద్రాలకు పంపి చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలలో బాల కార్మికులు దొరికినట్లైతే ఆయా యజమానులపై బాల కార్మిక నిషేధ చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ పిల్లల్లో ఎవరైనా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఉంటే యజమానులపై ఎస్సీ, ఎస్టి అత్యాచార నిరోధక చట్టం కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. తమ పరిసరాల్లో, పని ప్రదేశాల్లో బాల కార్మికులు గానీ, పిల్లల అక్రమ రవాణా గురించిన సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసు వారికి తెలియజేయాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరస్తులు మరియు తప్పిపోయిన పిల్లల ఆచూకి తెలుసుకునేందుకు ఉపయోగపడే దర్పన్ మొబైల్ అప్లికేషన్ గురించి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ ఐపిఎస్, షి టీమ్ ఏసిపి వెంకట్ రెడ్డి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిఐ చంద్రబాబు, ఎస్సైలు షంబయ్య, కరుణాకర్ రెడ్డి, ఏఎస్ఐ పులికంటి శ్రీనివాస రావు, రంగారెడ్డి జిల్లా చైల్డ్ వేల్ఫేస్ కమిటి చైర్ పర్సన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా చైల్డ్ వేల్ఫేస్ కమిటి చైర్ పర్సన్ రాజారెడ్డి, యాదాద్రి జిల్లా చైల్డ్ వేల్ఫేస్ కమిటి చైర్ పర్సన్ జయశ్రీ,, డాక్టర్ కపూర్, బాల రక్షా సదన్ మరియు బచ్ పన్ బచావో సంస్థల ప్రతినిధులు, లేబర్ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో మరో 8 మెడికల్ కళాశాలలు

**ఆంధ్రప్రదేశ్ విశాలభారతి:** రాష్ట్రంలో కొత్తగా 8 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకొచ్చింది. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇప్పటికే తెలంగాణలో 26 వైద్య కళాశాలల్లో అడ్మిషన్లు ప్రారంభిస్తుండగా.. తాజాగా మరో 8 మెడికల్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో మొత్తం ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 34కు చేరబోతోంది. తాజా ఆదేశాలతో రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 10 వేలకు చేరింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే నాటికి రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 9 ఏళ్లలో జిల్లాకో వైద్య కళాశాల దిశగా సర్కారు అడుగులు వేసింది. జోగులాంబ గద్వాల్, నారాయణపేట, ములుగు, వరంగల్, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆయా వైద్య కళాశాలలకు ఎన్ఎంసీ నుంచి అనుమతులు జారీ అయితే వచ్చే విద్యా సంవత్సరానికి జిల్లాకో మెడికల్ కాలేజీ కల సాకారం అవుతుందని ప్రభుత్వం తెలిపింది. 9వ తరగతి నుంచి పీజీ వరకు స్కాలర్‌షిప్‌లు, నెలకు ఎంతవస్తుందో తెలుసా?అయితే ఇప్పుడు సర్కారు అనుమతించిన 8 కాలేజీల్లో ఒక్కో దానిలో 100 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున మొత్తం 800 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య పది వేలకు చేరువ కానుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి గాంధీ, ఉస్మానియా, కాకతీయ మెడికల్ కాలేజీ, ఆదిలాబాద్ రిమ్స్, నిజామాబాద్ మెడికల్ కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉండేవి. 2016వ సంవత్సరంలో మహబూబ్ నగర్, సిద్ధిపేట జిల్లాల్లో కళాశాలలు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. 201819 సంవత్సరంలో నల్గొండ, సూర్యాపేట జిల్లాలోనూ ప్రభుత్వ వైద్య కళాశాలలను అందుబాటులోకి తెచ్చింది.

# నోట్ల రద్దు పేరుతో ఉద్యోగాలు తొలగించిన ఘనత మోడీ ప్రభుత్వానిది

- ప్రశ్నించిన వారిని జైల్లో నిర్బంధించడం మోడీ విధానం. రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాద దాడులు.
- టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి*









**ఇల్లందు విశాలభారతి :**నయనోట్ల రద్దు పేరుతో రెండు కోట్ల మంది యువకుల ఉద్యోగాలని తొలగించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిదని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఏ నర్సింహారెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య లు అన్నారు. ఇల్లందు పట్టణంలో (ఐతా ఫంక్షన్ హాల్) పగడాల వెంకన్న హాల్లో పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు దేశెట్టి సాయిరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర 8వ మహాసభలో ముఖ్యవక్తలుగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో కోటి యాభై లక్షల ఉద్యోగాలను ఇచ్చిన ఘనత మాదేనని ప్రకటిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దు కాలంలో రెండు కోట్ల 50 లక్షల ఉద్యోగాలను తొలగించిన సంగతి తెరమీదకి తీసుకురావడం లేదని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా టెండర్ల పేరుతో, కాంట్రాక్టీకరణ పేరుతో అరకొర అవకాశాలు కల్పిస్తూ చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించే పరిస్థితిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లేవని వారు విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానికి జేబు సంస్థగా మారిపోయి ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ, వారికే ఉద్యోగాలను సైతం టెండర్లుగా ఇస్తూ చదువుకున్న వారిని ఒక బఫూన్లుగా చూపిస్తూ పెట్టుబడుదారుల్ని హీరోలుగా చిత్రీకరిస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పరిస్థితి ఉందని వారన్నారు. ఈ దేశంలో సీఎంఐ నివేదిక ప్రకారం 22 కోట్ల మంది పని లేకుండా ఉన్నారని, ఒకే దేశం ఒకే భాష ఒకే నాయకుడు ఒకే మతం పేరుతో హిందూ మత వాదాన్ని పెంచి పోషిస్తూ యువతను మత్తులో మతంలో ముంచుతూ పరిపాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే భాష ఒకే మతం అంటున్న నాయకులు ఒకే దేశం అయినప్పుడు సంపద మొత్తం కూడా ఒకటిగా కావాలని అది బడుగు బలహీన వర్గాలకు చెందాలని అన్నారు. డిగ్రీ, పీజీ, పిహెచ్డీ చేసిన యువత అమ్మానాన్నల ఆశలు తీర్చాలని లక్షల రూపాయలతో కోచింగ్లకు వెళ్ళిన విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ రాకపోవడంతో తల్లిదండ్రులకు ముఖం చూపించలేక ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధి పేరుతో జిఎస్టిల రూపంలో పన్నులను వసూలు చేస్తూ సంవత్సరానికి 25 లక్షల ఆదాయం వస్తుంటే దానిని పేద ప్రజలకు ఖర్చు పెట్టే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ఈ దేశంలో యువత ఐక్యం కావాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని, ప్రశ్నించే తత్వాన్ని యువత నేర్చుకోవాలని, భగత్ సింగ్, అల్లూరి, కిరణ్ కుమార్, పగడాల వెంకన్న, తుడుము రామయ్య ఆదర్శలతో పనిచేయాలని, ప్రశ్నించాలని యువతకు పిలుపునిచ్చారు. గుండాల ఎంపీపీ ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ ముక్తి సత్యం మాట్లాడుతూ ఈరోజు బిజెపి ప్రభుత్వం ముస్లింల మీదనే కాకుండా హిందువుల మీద సైతం కులాల పేరుతో దాడులు చేస్తుందని అన్నారు. మణిపూర్, కాశ్మీర్ లలో జరుగుతున్న దాడులు హిందూ మతోన్మాద దాడులేనని తెలిపారు. ప్రధానంగా నూతన అటవీ సంరక్షణ నియమాలను తీసుకువచ్చి ఆదివాసీలను అడవుల్లోంచి గెంటివేయాలని, బడా కార్పోరేట్ పెట్టుబడిదారులకి భూములను దారదత్తం చేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని వీటిని కాపాడుకోవడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతినిధుల మహాసభకి ముందుగా పివైఎల్ బిగిపిడికిలి జెండాని రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ సాయిరెడ్డి ఎగరవేశారు. ఈ మహాసభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, మాజీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు సాదినేని పూర్ణచంద్రరావు, కొత్త వెంకటేశ్వర్లు, టీపిటిఎఫ్ జిల్లా నాయకులు భూక్య బాలు, పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల లక్ష్మీనారాయణ, కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శులు గణేష్, పర్షిక రవి, చింత నరసింహారావు, కోశాధికారి బెజాడి కుమార్, రాష్ట్ర నాయకులు గొర్రెపాటి రమేష్, ధరవత్ రవి, తిరుపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన గోదావరి అంజిరెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** బీజేపి ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఈటల రాజేందర్ కు బీజీపీ సీనియర్ నేత, దుబ్బాక నియోజకవర్గం పాలక్ డాక్టర్ సి.అంజి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్ పేటలోని ఈటల రాజేంద్రర్ నివాసంలో ఆయనను కలిసి బోకెలను అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేష్, రాములు యాదవ్, భాస్కర్, పెంటారెడ్డి, రాజు, రాంబాబు, వీరా రెడ్డి, శంకర్, రాములు గౌడ్, రమేష్ గుప్తా కృష్ణారెడ్డి, శేఖర్ గౌడ్, జగన్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, పత్తి రాజు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ సారు మరోసారి ముఖ్యమంత్రి కావాలి

- దీవించు స్వామి..పటాన్ చెరు నుంచి పాదయాత్రగా వస్తా
- వెంకటేశ్వర స్వామిని వేడుకున్న నీలం మధు
- అలిపిరి నుంచి కాలినడకన కొండెక్కిన నీలం



**పటాన్ చెరువిశాలభారతి :** ముఖ్యమంత్రి కేసిఆర్ సారును మూడోసారి దీవించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తిరుమల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పటాన్ చెరు నుంచి పాదయాత్రగా వచ్చి కొండెక్కుతానని ఏడుకొండల వెంకన్నను నీలం మధు మొక్కారు..మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ నీలం మధు ముదిరాజ్ పటాన్ చెరు నియోజకవర్గం నుండి 30 మంది ఎన్ఎంఆర్ యువసేన సభ్యులతో అలిపిరి నుంచి కాలినడకన ఏడు కొండలు ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పాటు దేశంలో కీలకంగా మారాలని తిరుమలేశుని కోరినట్లు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి విజన్ ఉన్న మహానేత నాయకత్వం దేశానికి అవసరమని చెప్పారు. కేసీఆర్ సారును రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ రాజకీయాలను శాసించే నేతగా దీవించాలని వెంకన్న స్వామిని ప్రార్థించినట్టు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ రోజు రోజుకు దేశవ్యాప్తంగా బలపడుతోందని, తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు కావాలంటే దేశానికి కేసీఆర్ లాంటి నేత అవసరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశానికి నాయకత్వం వహించేలా స్వామి వారు దీవించాలని కోరినట్టు చెప్పారు. మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే పటాన్ చెరు నుండి పాదయాత్రగా తిరుమల వస్తానని మొక్కినట్టి, తిరుమల శ్రీవారి చల్లని చూపు తనపై, పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని స్వామి వారు ప్రసాదించాలని ప్రార్థించినట్టు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.

## అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ గా జ్యోతి రెడ్డి బాధ్యతల స్వీకరణ

**చైర్మన్ పాండురంగా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్**



**పటాన్ చెరువిశాలభారతి :** అమీన్ పూర్ మున్సిపల్ నూతన కమిషనర్ గా జ్యోతి రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్ గా పని చేసిన ఏ.సుజాత బదిలీ అయ్యారు. దీంతో జ్యోతి రెడ్డి అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ గా బదిలిపై వచ్చారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డి చైర్మన్ పాండురంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డిని చైర్మన్ పాండురంగా రెడ్డి అభినందించారు. మున్సిపల్ అభివృద్ధికి అందరిని సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు.



## కిర్బీ పరిశ్రమలో సీఐటీయూ విజయం

- 46 ఓట్లతో బిఆర్ఎస్ కెవి పై గెలుపు
- కార్మికుల భారీ విజయోత్సవ ర్యాలీ

**పటాన్ చెరువిశాలభారతి:** కిర్బీ పరిశ్రమలో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ముచ్చటగా మూడవసారి విజయకేతనం ఎగురవేసింది. పటాన్ చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల కిర్బీ పరిశ్రమలో బుధవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఆర్ఎస్కెవి, బిఎంఎస్, ఐఎన్టియుసి లు కూటమిగా ఏర్పడి పోటీలో నిలిచింది. పరిశ్రమలో మొత్తం 604 ఓట్లకు గాను 600 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 4 ఓటర్లు గైరాజరయ్యారు. సీఐటీయూకు 323 ఓట్లు రాగా కూటమికి 277 ఓట్లు పోలవ్వగా 46 ఓట్ల మెజారిటీతో సీఐటీయూ విజయం సాధించింది. పరిశ్రమ నుండి పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు సీఐటీయు అధ్వర్యంలో భారీ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు మాట్లాడుతూ ఇది కార్మిక విజయమని అభివర్ణించారు. మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డిని కార్మికుల విశ్వసించలేదని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్, సీఐటీయూ నాయకులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, కిర్బీ పరిశ్రమ నాయకులు వి.ఎస్ రాజు, మల్లేష్, వివిధ పరిశ్రమల నాయకులు శ్రీనివాస్, తలారి శ్రీను, వీరప్ప, సుధాకర్, విటల్, ప్రభు, శంకర్, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడ్డ రాజకీయ ప్రముఖులు

- పట్టుబడ్డ వ్యక్తులు ప్రముఖ రాజకీయ రియల్టర్లు
- కేసు నమోదు చేసిన పోలీసులు



**చిట్యాల విశాలభారతి :** ఫామ్ హౌస్ లో పేకాట ఆడుతూ ప్రముఖ రాజకీయ నాయకులు పట్టుబడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణం నుండి ఊరుమడ్ల గ్రామం వెళ్ళే దారిలో ప్రముఖ రాజకీయ నాయకుని ఫాం హౌస్ లో నలుగురు రాజకీయ ప్రముఖులు పేకాట ఆడుతున్నారని పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడ్ చేసి పేకాట ఆడుతున్న నలుగురు రాజకీయ ప్రముఖులని పట్టుకోవడం జరిగింది. వారిని విచారించగా జడల అది మల్లయ్య, వెల్పురి నాగిరెడ్డి, గంజి రామ్మూర్తి, జమండ్ల శ్రీనివాస్ రెడ్డి అని నిర్ధారణ చేసి వారి వద్ద నుండి 25వేల నగదు ఒక స్కూటీ, ఒక కారు, పేకా ముక్కలు స్వాదిన పరుచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

### ఎస్సీ పాఠశాల వసతి గృహంలో
## సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెలోతూ సాయి కుమార్.
- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్

**మహబూబాబాద్ విశాలభారతి :** గడ్డి వలన రాత్రి వేళలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని విద్యార్థులు పడుకోవడం జరుగుతుందని, ఏ సమయంలో విష సర్పాలు, కీటకాలు, విష పురుగులు హాస్టల్లో చొరబడుతుందో అనే భయంతో విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే పిచ్చి మొక్కలకు, కలుపుకు పిచికారి చేసి ఆట స్థలానికి చదును చేయాలని జిల్లా సంక్షేమ అధికారులను డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యార్థులకు ఆట వస్తువులను అందించాలని కోరారు. హాస్టల్లో మౌలిక వస్తువులు కల్పించాలని కోరారు. పట్టణ నాయకులు శ్రీకాంత్, నితిన్ హాస్టల్ కమిటీ సభ్యులు అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైద్య విద్యలో నూతన అధ్యాయం

- రాష్ట్రంలో మరో 8 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు
- జోగులాంబ గద్వాల్, నారాయణ్ పేట్, ములుగు, వరంగల్, మెదక్, భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో కాలేజీలు
- అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- సాకారమవుతున్న సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ లక్ష్యం
- ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ కలిగిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ
- దేశంలోనే అరుదైన రికార్డు సొంతం చేసుకుంటున్న తెలంగాణ



**హైదరాబాద్ విశాలభారతి :** రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో మెడికల్ కాలేజీల ఏర్పాటు వల్ల తెలంగాణ విద్యార్థులకు డాక్టర్ చదువు మరింత చేరువైంది. భాష సైతం అర్థం కాని, చైనా, ఫిలిప్పిన్స్, ఉక్రెయిన్ వంటి దేశాలకు వెళ్లి అనేక కష్టాలు పడుతూ డాక్టర్ విద్యను అభ్యసించే అవసరం పోయింది. తమ పిల్లలు దూర ప్రాంతాల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నారనే బాధ తల్లిదండ్రులకు లేకుండా పోయింది. తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించి, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడంతో పాటు, తద్వారా అందుబాటులోకి వస్తున్న ఎంబీబీఎస్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు దక్కేలా ముఖ్య మంత్రి సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ పై ఆలోచన ఉన్న సీఎం మన కేసీఆర్ అని అన్నారు.

మెడికల్ కాలేజీల ఏర్పాటు ద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేద ప్రజలకు చేరువ చేయడంతో పాటు, తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో ,మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి వంటి మారు మూల ప్రాంతాలు సైతం జిల్లాలుగా ఏర్పాటు చేసి, ఇక్కడ మెడికల్ కాలేజీలు ఏర్పాటు జరిగడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆమె మరోసారి శిరస్సు వంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్



**నల్గొండ విశాలభారతి :** సంక్షేమ పథకాలను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఊడిగం చేస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ అబ్బాస్, రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం సిపిఐ(ఎం) నల్లగొండ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కేంద్రంలోని ఎఫ్ సి ఐ ఫంక్షన్ హాల్లో రెండవ రోజు కొనసాగాయి. రెండవ రోజు కొనసాగిన శిక్షణా తరగతులలో నూతన ఆర్థిక విధానాలపై బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్విస్ బ్యాంకు లో ఉన్న నల్లధనాన్ని బయటకి తెచ్చి జనధన్ ఖాతాలలో 15 లక్షలు వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నల్లధనం రాకపోగా ప్రభుత్వ రంగ బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టి దేశం నుండి అనేకమంది పెద్దలు పారిపోయారని చెప్పారు.పెద్ద నోట్ల రద్దు చేయడం, డిజిటల్ ఆర్థిక లావాదేవీలను కొనసాగించాలని చెప్పారు కానీ డిజిటల్ లావాదేవులు చేసిన బారాలు వేస్తుందని విమర్శించారు. భారత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటి విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు రాకపోగా తొమ్మిదేళ్ల కాలంలో సుమారు 18 లక్షల ఉద్యోగాలను తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. కోవిడి కాలంలో పేదల ఆర్థిక స్థితిగతులు గోరంగా దెబ్బతింటే ఆదాని, అంబానీ, కార్పొరేట్ పెద్దల ఆస్తులు ఎలా పెరిగాయని ప్రశ్నించారు. ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదని అన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. రూ.5 లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలని అన్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని అన్నారు. లేనియెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికారు మల్లేష్, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, చిన్న పాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండి సలీం.తదితరులు పాల్గొన్నారు

# బంగారు భవితకు బాటలు వేసుకోవాలి







- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 'పది' ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన 960 విద్యార్థులకు ఘన సన్మానం

**పటాన్ చెరువిశాలభారతి :** విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఫలితాలు అత్యంత కీలకమని, బంగారు భవితకు బాటలు వేసుకునేందుకు ఈ ఫలితాలు ఎంతగానో ఉపకరిస్తాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో పటాన్ చెరు నియోజకవర్గ అద్భుత ఫలితాలు సాధిస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 960 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్యారంగం, వైద్యరంగం బలోపేతానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా అత్యున్నత ప్రమాణాలతో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గత సంవత్సరం సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందించడంతో పాటు, జిల్లాలోని మొట్టమొదటిసారిగా పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరిగిందని గుర్తు చేశారు. వీటితో పాటు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులచే మోటివేషనల్ తరగతుల సైతం నిర్వహించామని తెలిపారు. పటాన్చెరులో చేపట్టిన కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను ఈ విద్యా సంవత్సరం నుండి అందిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థినీ విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఎస్పీ భీమ్ రెడ్డి, ఎంపీపీలు ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సుష్మాశ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్, యాదవ్ పుష్ప నగేష్, మున్సిపల్ చైర్మన్లు రోజా బాల్రెడ్డి, లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్ గౌడ్, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి ఘనంగా వీడ్కోలు

- నూతన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాస్




**నల్లగొండ విశాలభారతి :** జిల్లా పోలీస్ పాలన విభాగం (డిపివో) లో గత నాలుగు సంవత్సరాలుగా ఏ. ఓ గా పని చేస్తూ 12వ బెటాలియన్ అన్నపర్తి కి బదిలీ పైన వెళ్తున్న ఆర్.మంజు భార్గవి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి అపూర్వ రావు ఐపిఎస్ వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా పూలమాల, శాలువాతో సత్కరించి ఆమె చేసిన విధులను కొనియాడారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో అధికారులకి, సిబ్బందికి బదిలీలు అనేది సహజం పని చేసిన చోట ఉత్తమ ప్రతిభ కనబరిచి అందరి మన్ననలను పొందాలని మున్ముందుఆయురారోగ్యాలతో ఉంటూ అనేక పదోన్నతులు పొందాలని అన్నారు. నూతన అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.శ్రీనివాస్ కరీంనగర్ పిటిసి నందు విధులు నిర్వర్తిస్తూ నల్లగొండ (డిపివో) పాలన విభాగంలో ఏ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.ఆర్.కె ప్రసాద రావు, సూపరిండెంట్ లు దయాకర్, షబ్బీర్,సబితా, సిఐలు పి.యన్.డి ప్రసాద్, జితేందర్ రెడ్డి, శ్రీను, కొండల్ రెడ్డి, ఆర్ ఐ లు స్పర్జన్ రాజ్, హరిబాబు,కృష్ణా రావు, నరసింహ,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, డిపివో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలి

- మైనర్లు వాహనాలు నడపొద్దు.
- ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి శంకర్ రాజు.

**తార్నాక విశాలభారతి:** చదువుతోపాటు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి శంకర్ రాజు విద్యార్థులకు సూచించారు. బుధవారం తార్నాకలోని సరోజినీ నాయుడు వనిత ఫార్మసి మహావిద్యాలయంలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమ నిబంధనలు ప్రస్తుత నేరాలు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రజెంటేషన్ ద్వారా శంకర్ రాజు వివరించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వద్దని, నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ పై అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ మహా విద్యాలయం డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మమత, అధికారులు తిమ్మప్ప, చిలకలగూడ ఇన్స్పెక్టర్ నాగరాజ్, లాలాగూడ ఎస్ఐలు వికారుద్దీన్, వీరమ్మ, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ జన్మదిన వేడుకలు

**మంత్రి మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్**

**మేడిపల్లి విశాలభారతి :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ జన్మదినం సందర్భంగా మంత్రి మల్లారెడ్డి,నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డిల నివాసాలకు సుభాష్ నాయక్ వెళ్ళి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలో రెండవ డివిజన్ ప్రజలు,అభిమానులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేశారు.కార్పొరేషన్ పరిదిలోని అమ్మ ఒడి అనాద ఆశ్రమంలో 50 మంది పిల్లలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ డివిజన్ ప్రజల కోసం నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు సమస్యలను పరిష్కరిస్తున్నాని తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ వారి ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు,అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బి.టి రోడ్డు విస్తరణ రోడ్డు పనులు పరిశీలించిన మేయర్

**జక్కా వెంకట్ రెడ్డి**
**తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి.**

**మేడిపల్లి విశాలభారతి :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పీ అండ్ టి కాలనీ రోడ్డు నెంబర్ ఒకటిలో బి.టి రోడ్డు విస్తరణ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమాన్ నిర్మాణ పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కార్పొరేటర్ తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డితో కలిసిబుదవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తుముకుంట్ల శ్రీధర్ రెడ్డి,బండి సతీష్ గౌడ్ మరియు కమిటి సభ్యులు తల్లం చంద్ర మౌళి,అంబటి నగేశ్,బొడమట్ల మోహన్ రెడ్డి,పన్నాలా ప్రభాకర్ రెడ్డి ,మోటే ఐలయ్య,రాంబాబు,రామచంద్రం రాజేష్, పాండు,కౌడే రమేష్,బాలయ్య,వరకాంత్ రెడ్డి,ఆలే వెంకన్న,పోచం సూరిబాబు,ఉమా ప్రసాద్,వరకాంత్ రెడ్డి,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.




## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**మహబూబాబాద్ విశాల భారతి :** టీ.ఎస్.సీ.పీ.ఎస్.ఇ.యు. తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన పోస్టర్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.సీ.పీ.ఎస్.ఇ.యు. జిల్లా అధ్యక్షులు నాగముని గారు మాట్లాడుతూ సి.పి.ఎస్ రద్దు కోసం టీ.ఎస్.సీ.పీ.ఎస్.ఇ.యు.
రాష్ట్ర శాఖ అధ్వర్యంలో తలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప యాత్ర జూలై 16 నుండి ప్రారంభం కాబోతుందని మన మహబూబాబాద్ జిల్లాలో జూలై 20న వస్తుందని సిపిఎస్ రద్దు కోసం తలపెట్టిన ఈ రథయాత్రలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పేర్కొన్నారు. అలాగే సంఘ బలోపేతం కోసం సిపిఎస్ పై పోరాటం కోసం టి.ఎస్.సి.పి.ఎస్.ఇ.యూ సంఘ సభ్యత్వం అవసరమవుతుందని మిత్రులందరికీ సభ్యత్వం తీసుకొని సంఘ బలోపేతానికి సహాయ పడగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ ఇయు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ గారు, రాష్ట్ర కార్యదర్శి అవునూరి రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా నాయకులు రవీందర్, రఫీ, వీరన్న, హరి,తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో టిడిపి జెండా ఎగరడం ఖాయం

**హైదరాబాద్- విశాల భారతి:**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్తి బలోపేతం చేయడం కోసం అందరూ కలిసికట్టుగా ఉండి సమష్టిగా పని చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని పరిగి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విచ్చేసిన పలువురు నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైందని, ఈసారి ఎన్నికల్లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని ఆ దిశగా నాయకులు కార్యకర్తలు పార్టీ పూర్వ వైభవం కోసం పాటుపడాలని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీకి తగినన్ని ఓట్లు ఉన్నాయని, ఆ ఓటు బ్యాంకుని కాపాడుకోవాలని సీట్లు గెలవాలని సూచించారు. లీడర్లు మాత్రమే.. పార్టీ నీ వీడారు క్యాడర్ అలానే ఉంది. ఎన్టీఆర్ హయాంలో జరిగిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు.. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి రాష్ట్రంలో నేటికీ కొట్టొచ్చినట్టు ఉన్నాయని గుర్తు చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేయడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్,చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షుడు సుభాష్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్, టీడీపి రాష్ట్ర నాయకులు బిక్షపతి ముదిరాజ్, పరిగి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.

## ముఖం చాటేసిన వానలు..

# అన్నదాతల్లో ఆందోళన!

**ఎండుతున్న అపరాల పంటలు**




**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి :** జూన్ మాసం ముగిసింది. జులై మాసం ప్రారంభమైనప్పటికిని వర్షాలు మాత్రం ముఖాన్ని చాటేసాయి. దీంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. తమ వేసిన పంటలు పండుతాయా? లేవా? అని సంశయం నెలకొంది. ఆరుతడి పంటలైన సోయా, కంది, పెసర, కుసుమ, పత్తి విత్తనాలు వేసే సమయం దాటిపోతుంది. దీంతో వర్షాఆధారిత రైతులో ఆందోళన మొదలైంది. ఇప్పటికే ఆరుతడి పంటలను విత్తాల్సి ఉండగా వర్షాలు కురవక అన్నదాతలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు అప్పరాల పంటలు వేసినప్పటికిని వర్షాలు లేక పంటలు కాస్త ఎండిపోయే పరిస్థితి నెలకొంది. జులై మాసం మొదటి వారంలో కూడా నిజామాబాద్ జిల్లాలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చేస్తున్నారు. భూగర్భ జలాలు ఇప్పటికే ఇంకిపోయి వేసిన పంటలు చేతికొస్తాయో లేవో అని అన్నదాతలు ఆకాశానికి ముఖం పెట్టి దీనంగా చూస్తు న్నారు. కనీసం ఆరుతడి పంటలకైన వర్షం పడితే ఎండిపోకుండా ఉంటాయని అన్నదాతల్లో చిన్న ఆశ నెలకొంది. బోరుబావుల వద్ద వేసిన వరి పంటలు కూడా వర్షాలు కురవకుంటే పండే పరిస్థితిలో లేవు. గత సంవత్సరం జూలై మాసంలో నిజామాబాద్ జిల్లాలో దాదాపు 90 శాతం వరి నాట్లు పూర్తయినాయి. కానీ ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో తీవ్ర వర్షా బావ పరిస్థితి నెలకొంది. ఈనెల కూడా వర్షాలు పడకుంటే దాదాపు మూడు నెలలవర్ష కాలం పోయినట్టే. ఇది ఇలా ఉండగా బోరు బావుల వద్ద వేసిన వరి నట్లు. దాదాపు రెండు నుంచి మూడు బోర్లు నీటిని పారించి నాట్లు వేశారు. ఎండాకాలం మాదిరిగా రోజు కాస్తున్న ఎండవలన భూగర్భ జలాలు తగ్గిపోయి జూన్ మొదటి వారంలో పోసిన బోరు నీరు.. జూలై మాసం కి వచ్చేసరికి భూగర్భ జలాలు ఇంకిపోయి పూర్తిగా బోరు బావులు తగ్గుముఖం పట్టాయి. ఆదిలోనే హంసపాదం అన్నట్టు ఇప్పటికే వేసిన సోయా, కంది,పెసర, మినుము, కుసుమ, పత్తి పంటలు ఎండిపోతున్నాయి. అడపాదడపా వర్షాలు కురుస్తాయంటే అవి కూడా ముఖాన్ని చాటేసి ఆరుతడి పంటలకు ఊతాన్ని ఇవ్వలేకపోతున్నాయి. అన్నదాతలకు నీరు ఉంటే మట్టిలో సైతం బంగారాన్ని పండించే శక్తి ఉంటుంది. అలాంది తీవ్ర వర్షా బావ పరిస్థితిని నెలకొనడం వల్ల వలన రైతుల పరిస్థితి ఆ గమ్య గోచరంగా మారింది. పంటలు పండితే అన్ని రంగాలు సక్రమంగా నడుస్తాయ అనే విషయం అందరికీ తెలిసిందే. రాను రాను రోజులు గడుస్తున్న కురుస్తాయన వర్షాలు కురవకపోవడంతో వర్షాలు పడే సూచనలు కనబడటం లేదు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితి వలన బోరు బావులు నారుమళ్ళను సైతం కూడా సారించ లేని పరిస్థితి నెలకొంది. ఎండ తీవ్రతకు వర్షాకాలం కూడా ఎండాకాలంలా తలపిస్తుంది. ఇప్పటికే జోరు అందుకునే వరినట్లు, ఆరుతడి పంటలు, వ్యవసాయ పనులు బిజీగా ఉండే అన్నదాతలు ముఖాల్లో వర్షాలు సమృద్ధిగా పడి చెరువులు, కుంటలు, నిండుకుండలా మారితే తప్ప అన్నదాతల్లో ఆనందం నెలకొనదు. ఇది ఇలా ఉండగా నిజామాబాద్ జిల్లా కు వరప్రదాయనులుగా ఉన్న ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులో రోజురోజుకి నీటిమట్టం తగ్గిపోతుంది.
బాబ్లీ ప్రాజెక్టు తెరవడంతో ఎస్సారెస్పీ వరద నీరు వస్తున్న నిజామాబాద్ జిల్లాకు ఎ లాంటి ఉపయోగం లేదు. దాదాపు రెండు మూడు రోజులు ఎడ తెరుపు లేకుండా వర్షాలకు వస్తే తప్ప బోరు బావుల ఆధారిత భూములు, వర్షా ఆధారిత రైతులు, అపరాల పంటలైన మొక్కజొన్న, సోయా, కంది, పెసర, కుసుమ పంటలకు జీవం పోసినట్టు అవుతుంది. లేదంటే అన్నదాతలు నిండా మునిగినట్టే.



## ప్రభుత్వ భూముల్లో చెట్లు నాటాలి

**హరితహారం కార్యక్రమంపై అవగాహన సదస్సు**

**పెన్ పహాడ్ విశాలభారతి :** పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో హరితహారం కార్యక్రమం పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు ఎంపీడీవో బాణాల శ్రీనివాస అధ్యక్షతన బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ రామ్ పతి నాయక్ పాల్గొని మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంపై పలు సూచనలు చేసినారు వర్షాకాలం ప్రారంభమైనందున ప్రభుత్వ భూములలో వీధుల వెంట పచ్చని చెట్ల నాటాలని ఆయన సూచించారు. ఎంపీ ఓ నరేష్ ఈసీ ఏక స్వామి ఏవో కృష్ణ సందీప్ ఎపీఏం అంజయ్య నాయక్ ఎంఈఓ రవి పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్ అధికారులు పాల్గొన్నారు.



## పెద్ది బాలరాజుకు నివాళులర్పించిన రాజకీయ నాయకులు

**చిట్యాల విశాలభారతి :** చిట్యాల పట్టణంలో సాయి బృందావన్ కాలనీకి చెందిన ప్రజాపక్షం విలేకరి పెద్ది నరేందర్ తండ్రి పెద్ది బాలరాజు ప్రమాదంలో గాయపడటంతో గత మూడు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఆయన పార్థివదేహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవి, సీపీఎం జిల్లా నాయకులు జిట్టా నగేష్, నాయకులు ఎద్దుల పూరి కృష్ణ, జంపాల వెంకన్న, గంజి గోవర్దన్, అలే శ్రీహరి తదితరులు నివాళులు అర్పించారు.

# పేద కుటుంబాలకు అండగా రఘు



**హుజూర్ నగర్ విశాలభారతి :** మట్టంపల్లి మండల కేంద్రంలోనీ ఎస్సీ కాలనీ చెందిన కాస్తాల వసంత, సీతం నక్షత్ర నిరుపేద కుటుంబం శౌరికి పక్షవాతం రావడంతో కుటుంబం గడవడం కష్టంగా ఉండటంతో పిల్లుట్ల రఘు చేయూత ద్వారా వారి కుటుంబలకు 100కేజీల బియ్యం ఇవ్వడం జరిగిందని ఓజో ఫౌండేషన్ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కుక్కల వెంకన్న అన్నారు. కల్వపల్లి తండాకు చెందిన బానోత్ ద్వాలి గత కొంత కాలంగా కంటి చూపు కోల్పోయి ఆర్థికంగా విబ్బంది పడుతూ తిండికి వెళ్లలేని స్థితిలో ఉండడం చూసి సానుకూలంగా స్పందించి వారి కుటుంబనికి రఘు చేయూత ద్వార 5000/ రూపాయలు, 50 కేజీల బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కుక్కల వెంకన్న మాట్లాడుతు ఈ నియోజకవర్గంలో రఘు చేయుత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాలలోని పేదల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నము అని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని వందల కుటుంబాలకు దశదిన, వివాహ మహోత్సవ కార్యక్రమాలతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది అని అన్నారు. నిరుద్యోగ, విద్యార్థులకు ఉచితంగా ఎస్ఐ, కానిస్టేబుల్ కోచింగ్ ఇప్పించడం జరిగింది అని తెలిపారు. హాస్టల్ ఫీజ్, అన్నదాన కార్యక్రమానికి సాయం చేయడం, వినాయక విగ్రహాలు, అమ్మ వారి విగ్రహాలు ఇవ్వడం, ఎన్నో నిరుపేద కుటుంబాలకు రఘు అన్న చేయూత ద్వార ఆర్థిక సాయం చేయడం, బతుకమ్మ పండుగ సందర్భంగా బహుమతులు ఇవ్వడం క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడా సమగ్రిని ఇవ్వడం, ప్రతి గ్రామంలో చాలా కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదాసోత్ రవినాయక్, యాసారపు సుధాకర్, పిల్లుట్ల సాయిబాబా, మెస్సి, బాబు, వెంకటేష్, రాంబాబు, బాలరాజు, నర్సింహా, నిఖిల్, గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఉన్నత విద్యామండలి చెర్మన్ లింబాద్రిని కలిసిన వేముల గోపినాథ్

**శాలిగౌరారం విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా ప్రొఫెసర్ లింబాద్రి ని ప్రభుత్వం ఇటీవలె నియమించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం లో శాలిగౌరారం మండలానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు వేముల గోపి నాథ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి లోకానికి మేలు జరిగే విధంగా చైర్మన్ గా కృషి చేయాలని ప్రొఫెసర్ లింబాద్రి కోరారు.

## జిట్టా నరసమ్మని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికురాలు జిట్ట నరసమ్మ గత నెల రోజుల క్రితం నాలుక కు క్యాన్సర్ రావడంతో శాస్త్ర చికిత్స చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని కుమారులు జిట్టా బిక్షం,దుర్గేష్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి సభ్యులు ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కొసనమ్ అశోక్,చిత్రగంట శ్రీను, సల్ల రాజు, అమ రోజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ స్థాయిలో భారతదేశాన్నికి గౌరవం

- **బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్**

**ముషీరాబాద్ విశాలభారతి:** అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని కీర్తించేలా పేరు తెచ్చిన మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. బిజెపి తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖులను కలిసే కార్యక్రమంలో భాగంగా బుధవారం రత్న సాయిచంద్ ఆధ్వర్యంలో గాంధీనగర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తో కలిసి డాక్టర్ కె లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా బిజెపి సాధించిన విజయాలను పుస్తకం ద్వారా ప్రముఖులకు వివరించారు. కామన్ సివిల్ కోడ్ అమలులోకి వస్తే అభివృద్ధితో పాటు అన్ని మతాలకు సమాన హక్కులు దక్కుతాయన్నారు. ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీలు ఏకమైన బిజెపిని ఏమి చేయలేవని వచ్చే ఎన్నికల్లో బిజెపి మళ్ళీ మూడోసారి అధికారంలోనికి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినయ్ కుమార్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన ఫారెస్ట్ అధికారి

- **20 వేల లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన ఆఫీసర్.**

**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి :** కామారెడ్డి జిల్లా ఫారెస్ట్ బీట్ అధికారి ఓ రైతు వద్ద 20వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడ్డాడు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డివిజనల్ ఫారెస్ట్ కార్యాలయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన రైతు సిద్ధి రాములు నుంచి పోడు భూములను పట్టాగా మార్చేందుకు 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఫారెస్ట్ అధికారులో భయాందోళన నెలకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోడు భూముల పట్టా పంపిణీ కార్యక్రమంలో అడవి భూములను పోడు భూములుగా చూపించి బీట్ అధికారులు ఫారెస్ట్ రేంజ్ అధికారికి తగిన పత్రాలతో సమర్పిస్తే తహసిల్దార్ ఆధ్వర్యంలో గిరి పుత్రులకు పోడు పట్టాలు వస్తాయి.



## ఎంపీపీనీ పరామర్శించిన ఆర్డీఓ

**పెన్ పహాడ్ విశాలభారతి :** పెన్ పహాడ్ మండల ఎంపీపీ నెమ్మది బిక్షానికి సూర్యాపేటలో డాక్టర్ రమేష్ నాయక్ శివ జ్యోతి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో తెగిన కొంకి నరానికి శస్త్ర చికిత్స చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న సూర్యాపేట రెవిన్యూ డివిజనల్ అధికారి రాజేంద్రప్రసాద్ బుధవారం పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఆయన తొందరగా కోలుకోవాలని ఆర్ డి ఓ ఆకాంక్షించారు.

# అర్వింద్ అనుకున్నది సాధించాడు..
# బండిని సాగనంపాడు

- అర్వింద్‌కు ఇక జిల్లాలో తిరుగులేదు
- బండి వర్గం పేరుతో అసమ్మతి నడిపిన నేతలకు ఇక చెక్
- పార్టీలో అర్వింద్ మరింత దూకుడు
- అర్వింద్ పట్టించుకోని సీనియర్లు, అసమ్మతి నేతలు.. ఇక పార్టీ మారాల్సిందే
- టికెట్ల పంపిణీలో అర్వింద్‌దే కీలక పాత్ర
- అధిష్టానం ఫుల్ సపోర్టు.. అర్వింద్ నిర్ణయంలో జోక్యం ఉండదు

**నిజామాబాద్ బ్యూరో విశాల భారతి :** నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తనకు అడ్డు లేకుండా చేసుకున్నాడు. అసమ్మతి నేతలు మొన్నటి వరకు తనకు బూచిగా చూపి అధిష్టానం వద్ద ఫిర్యాదులు చెబుతూ కాలం గడుపుతూ సమాంతర బీజేపీగా వ్యవహరించిన తీరు అర్వింద్‌కు మింగుడుపడలేదు. జిల్లాపై అంతా తన ఆధిపత్యమేనని విర్రవీగిన తనకు అసమ్మతి గళం పంటికింద రాయిలా మారింది. దీనికి ఆజ్యం పోసి.. అసమ్మతిని పెంచి పోషించి దరి చేర్చుకున్నది రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయేనని అర్వింద్‌కు తెలుసు. అందుకే బాహాటంగానే అర్వింద్ చాలా సార్లు బండి గురించి వ్యతిరేకంగా మాట్లాడారు. తను పార్టీ అధ్యక్షుడిగా కాదు.. తన వ్యక్తిగతంగా మాట్లాడాడంటూ కొన్ని వ్యాఖ్యలను మీడియా వేదికగా తిప్పికొట్టడం కూడా వీరిద్దరి మధ్య ఎంతటి అగాథం ఏర్పడిందో తెలియజేసింది. ఇక అప్పట్నుంచి జిల్లాలో తమకు టికెట్లు ఇవ్వకుండా, పార్టీలో గుర్తింపు ఇవ్వకుండా ఉన్న నేతలంతా బండి పంచన చేరారు. ఎప్పటికప్పుడు బండి ద్వారా అధిష్టానానికి అర్వింద్ ఒంటెత్తు పోకడలపై ఫిర్యాదులు చేస్తూ .. పార్టీ పూర్తిగా దెబ్బతింటున్నదని, ఇదే వైఖరి అలవంభిస్తే ఎవరూ ఉండరనే



వార్నింగ్ కూడా ఇస్తూ వచ్చారు. దీంతో అర్వింద్ మరింత భగ్గుమన్నాడు. తన సహజ శైలికి మరింత ఆజ్యం పోశాడు. ఇంకా ఎక్కువ చేశాడు. తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిని, వ్యవహరించిన వారిని దూరం పెట్టేశాడు.



## ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి మునుగోడు మంత్రం

- యాదాద్రి టూర్‌కు పంపుతున్న తరలుతున్న ఆర్మూర్ నాయకులు
- మచ్చర్ల నుంచి యాదాద్రి దైవదర్శనానికి బయలుదేరిన లీడర్లు
- ఆర్మూర్‌లో ప్రచారంలో జీవన్ దూకుడు
- చేరికలు, సుడిగాలి పర్యటనలతో హడలెత్తిస్తున్న ఎమ్మెల్యే




**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి :** జీవన్‌రెడ్డి అంటే అంతే. ఎన్నికల్లో తనదైన శైలి. ప్రత్యర్థి ఎవరినేది కాదు. తనేం చేస్తున్నాడు అనేదే ముఖ్యం. చిన్న పామును కూడా పెద్ద కర్రతో కొట్టే రకం. ఎవరొచ్చి ఏం అడిగినా... చేసేద్దాం దాందేముంది..? అంటే చాలా టూకీగా చెప్పేస్తాడు. తేలిగ్గా పనులు అయిపోయేలా అవసరమైతే అక్కడ్నుంచి హైదరాబాద్ పెద్దలతో మాట్లాడతాడు. పార్టీ కండువాలు కప్పేస్తాడు. ఇప్పటి వరకు తెచ్చిన పదివేల కుండువాలు మొన్నటితో అయిపోయాయట. అంతగా కప్పేశాడు కండువాలు అందరి మీద. ఇక తన మునుగోడు మంత్రాన్ని ఆర్మూర్‌లో ప్రయోగించేందుకు సిద్దమ య్యాడు.మునుగోడు ఉప ఎన్నికలో తనకు ఇన్చార్జిగా ఇచ్చిన ఏరియా ఓటర్లకు తన సొంత ఖర్చులతో బస్సు ఏర్పాటు చేసి యాదాద్రి దైవ దర్శనానికి స్పెషల్ పర్మిషన్ తీసుకోవడం అప్పట్లో వివాదమైంది. రచ్చకెక్కింది. అయినా డోంట్ కేర్. అంతే మరి. ఓటర్లను ఆకర్శించాలంటే ఏమైనా చేయాలి. వారి మనసు దోచాలి. దైవ దర్శనానికి అన్ని ఖర్చులు పెట్టుకున్నాక... ఇక ఆ పార్టీకి కాక వేరే పార్టీ వైపు చూస్తారా..? ఇదీ పొలిటికల్ టెక్నిక్. రాజకీయ ఎత్తుగడ. పోల్ మేనేజ్‌మెంట్. అందులో మనోడు ఆరితేరాడు. ఆర్మూర్ అంటేనే అంత. అందులోనా జీవన్‌రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాలా..? ఎన్నికల మూడ్ వచ్చింది సరే. కానీ ఎక్కడా లేని విధంగా ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి ఇంకో నెలరోజుల్లోనే ఎన్నికలు ఉన్నాయా..? అనే రీతిలో దూకుడు ప్రదర్శిస్తున్నాడు. అంతటా సుడిగాలి పర్యటనలు చేస్తున్నాడు.ఎవరికి ఏం కావాలి..? అడగగానే ఓకే అనేస్తున్నారు. ఇక పైగా ఇలా యాదాద్రి దైవదర్శనం అదనం. ఇది ఈ ఇప్పుడే ఆరంభమయ్యింది. ఇక ముందు ముందు మరిన్ని తన చేరికలు, హామీలు, యాత్రలు... ఎన్నో మరెన్నో ఉంటాయి. అవన్నీ చూసి మిగిలిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ప్రత్యర్థులు ఔరా అని ముక్కున వేలేసుకోవాల్సిందే. జీవన్‌రెడ్డా..? మజాకా..??



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**బాల్కొండ విశాలభారతి:** మహిళ సంఘాలు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని భీంగల్ ఎంపిపి ఆర్మూర్ మహేష్, జెడ్పీటీసీ చౌట్ పల్లి రవి తెలిపారు. బుధవారం భీమ్‌గల్ మండల సమాఖ్య ఆధ్వర్యంలో మెండోర గ్రామంలో రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని మహిళ సంఘాలకు మహిళల భవనం నిర్మించిందని అన్నారు. మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి సంఘానికి 10లక్షల చొప్పున బ్యాంకు రుణాలు,అలాగే కొత్తగా ఎంటర్ ప్రైసెస్ లోన్స్ దుకాణాలు పెట్టుకోవడానికి 3 లక్షలు ఇస్తుందని తెలిపారు. దీనికి మంత్రి ప్రశాంత్ రెడ్డి ఎప్పటికప్పుడు మహిళా సంఘాలకు తోడ్పాటు అందిస్తారని అన్నారు. ఎపియం కుంట శ్రీనివాస్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యునిట్లలో మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్,ఎంపిటిసి లావణ్యరవీందర్,సీనియర్ సిసి పురస్తు నరేష్, బీఆర్ఎస్ పార్టీ మెండోరా గ్రామ అధ్యక్షుడు ముత్తేన్న, విఓఏలు శిరీష,శ్రుతి పాల్గొన్నారు.

## చల్లా అప్పిరెడ్డి మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**



**సూర్యాపేట విశాలభారతి :** సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చల్లా అప్పి రెడ్డి అకాల మరణం కమ్యూనిస్టు పార్టీ కీ తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతూ చల్లా అప్పిరెడ్డి(75) మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లా అప్పి రెడ్డి తండ్రి చల్లా సీతారాంరెడ్డి వేములపల్లి మండలంలో సిపిఎం పార్టీని నిర్మించారని నాడు జరిగిన వీర తెలంగాణ విప్లవ పోరాటంలో చల్ల సీతారాం రెడ్డి దొరలు, భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. వారి కుమారుడైన చల్లా అప్పి రెడ్డి సిపిఎం సభ్యునిగా కొనసాగుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని,అనేక ఉద్యమాలలో, పోరాటాలలో అప్పి రెడ్డి పాల్గొన్నారని గుర్తు చేశారు. యుటిఎఫ్ నాయకుడిగా పనిచేసి ఆ సంఘం విస్తరణ కోసం అప్పి రెడ్డి చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ చల్ల సీతారాం రెడ్డి కుటుంబం మొత్తం కమ్యూనిస్టు పార్టీకి అంకితమై పనిచేశారని అన్నారు. సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం వీరి కుటుంబం చేసిన త్యాగం మరువలేనిదని అన్నారు. అమరవీరులు చూపించిన బాటలో నేటి యువత ముందుకు నడవాలని అప్పుడే వారి ఆశయాలను సాదించుకొగలుగుతామన్నరు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మల్లు వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

**కోదాడ విశాలభారతి :** కోదాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల ప్రత్యేక స్క్రీనింగ్ ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వల్ల మనం ఎన్నో వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. బీపీని అదుపులో ఉంచుకోకపోతే శరీరంలోని అవయవాలపై తీవ్రమైన దుష్ఫలితాలు ఉండే అవకాశం ఉంటుందని, ఆ ప్రభావం మెదడు, కన్ను మరియు కిడ్నీల పనితీరుపై ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవడం చాలా అవసరం అని అన్నారు. ప్రతి రోజు అరగంట పాటు కనీస వ్యాయామం చేయాలని సూచించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు బీపీ మిషన్లు పంపిణీ చేశారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ తమ బీపీని ఆరోగ్య కార్యకర్తల వద్ద పరీక్ష చేయించుకోవాలని సూచించారు. రక్తపోటు అదుపులో లేకపోతే వైద్యాధికారులు సూచించిన మందులు క్రమం తప్పకుండా వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమాంజలి, ఆరోగ్య విస్తరణ అధికారి సురేంద్ర, రూపవతి, కళ్యాణి, కల్పన, మంగ, రజియా, జయ కుమారి, నీరజ రాధ, వీర లక్ష్మి , జయ కుమారి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం రోడ్ల విషయంలో ఇకనైనా కఠిన నియమాలు పాటిస్తుందా ?

- లేకుంటే కాంట్రాక్టర్లపై ప్రేమ చూపిస్తుందా?
- భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



**మహబూబాబాద్ విశాల భారతి :** బయ్యారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన మండల ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ మాట్లాడుతూ... ప్రతి కాంట్రాక్టర్లు పనులపై 2030% కమిషన్ తీసుకుంటున్నారు. అందులో 10% అధికారులు, 10% నియోజక వర్గ నాయకులు 10% ఇతర నాయకులు. 30% కమిషన్ పోగా అందులో కాంట్రాక్టర్ల యొక్క లాభం కనీసం 20 % శాతం అనుకుంటే 50% పోతున్న, మిగతా 50%తో ఏం క్వాలిటీ పనులు చేయగలరు. ఈ పరిస్థితి మారాలి, అంటే ముందు ప్రజలు మారాలి. ప్రశ్నించాలి అని అన్నారు.

ఈ విషయం బహిరంగంగా ప్రజలందరికీ తెలిసిన విషయమే. అయినా ప్రజలు పట్టించుకోరు. ఫలితంగా నాసిరకం పనులు వేసిన సంవత్సరానికో, రెండు సంవత్సరానికో రోడ్లు వర్షనికి కొట్టుకుపోతాయి. మళ్ళీ ప్రజాధనం వృధా, మళ్లీ మనం టాక్స్ సొమ్ము వృధాగా కట్టుకుంటాం. ఇవి రొటీన్ అయిపోయింది. దీనిపై ప్రజలు కూడా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఆల్రెడీ ఒక చట్టం చేసింది. ఒక రోడ్డు వేస్తే గ్యారంటీగా మినిమం 10 సంవత్సరాలు దాని మెయింటెనెన్స్, వేసిన కాంట్రాక్టర్ దే "బాధ్యత" అని చట్టం చేసినా? అది అమలు చేయడం లేదు.

ఎందుకంటే ఆ కాంట్రాక్టర్లు అధికార పార్టీ నాయకులకు, అధికార పార్టీకి ఫండ్స్ అక్రమగానో, సక్రముగానో, పార్టీకి డొనేషన్స్ అందుతున్నాయి కాబట్టి. ఈరోజు మనం చూస్తున్నా, కంటి ముందు ఉన్న సమస్య అదే. ఈ అన్యాయం అని దోపిడీ మారాలి అని అన్నారు. బయ్యారం మండలంలోని బాల్యతండా రోడ్ల పరిస్థితి జగ్నా తండా నుండి బాల్య తండ పోయే రోడ్డు ఈ రోడ్డు వేసి మూడు సంవత్సరాలు కూడా కాలేదు ఇంతలోనే కంకర రాళ్లు బయటకు తేలుతున్నాయి మధ్య మధ్యలో రోడ్డు డ్యామేజ్ దీనికి కాంట్రాక్టర్ గా రవి సురేష్ అనే కాంట్రాక్టర్ ఈ రోడ్డు వేసిన సంవత్సరానికి ఇలాంటి పరిస్థితి దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు నాయక్ వెంకన్న నాయక్ బిచ్చ నాయక్ మోహన్ నాయక్ బాబురావు నాయక్ మంగీలాల్ నాయక్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఓబులాపూర్ కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా దయాకర్

**జఫర్ గడ్ విశాలభారతి :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఓబులపూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులుగా వంగల దయాకర్ నీ మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆద్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా అవధూత కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శిగా అలుగోజు నాగచారీ,కార్యదర్శిగా ఛీపురు వెంకటస్వామి, కోశాధికారిగా లొంక రాజు సభ్యులుగా మొగులగాని శ్రీనివాస్,కన్నీబోయిన సింహాద్రి,గబ్బట యాదగిరి, దొంతమల్ల గంగరాజు, చిన్నపాక ఉప్పలయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వంగల దయాకర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఓబులపూర్ గ్రామంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రేస్ పార్టీ జెండా ఎగురావేస్తామని కాంగ్రేస్ పార్టీ మేనిఫెస్టోను గడప గడపకు తిరిగి ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రేస్ పార్టీనీ బలోపేతం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చేర్మెన్ అన్నేబోయిన బిక్షపతి,మాజీ మండల కాంగ్రేస్ అధ్యక్షులు చిట్టీమల్లే కృష్ణమూర్తి,మాజీ జడ్పీటీసీ పట్టపురి సధయ్యగౌడ్,మండల ఉపాధ్యక్షులు నంచర్ల యుదగిరి,మండల నాయకులు ఆలువాల ప్రభాకర్ రెడ్డీ,గొలుసుల ధర్గయ్య,యూత్ కాంగ్రేస్ నాయకులు బోసు,సాంబ రాజు,గొలుసుల శ్రీనివాస్, కాన్నేబోయిన అజయ్, గొట్టిముక్కల్ కిరణ్,సొల్తీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంచే అతి పెద్ద ప్రయత్నం హరితహారం

**ఎంపీపీ మూడవత్ పార్వతీ కొండ నాయక్**




**మఠంపల్లి విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్ అధ్యక్షతన మండల వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణలో అడవులు పచ్చదనం శాతం 24 మాత్రమే దీనిని తెలంగాణ భూభాగంలో 33% పెంచాలనే బృహత్ ప్రయత్నమే తెలంగాణ హరితహారం అని అన్నారు.

పిల్లలకు పెద్దలకు పర్యావరణంపై అవగాహన కల్పించాలని వారు కోరారు. పాఠశాల స్థాయి విద్యార్థుల్లో అడవుల ప్రాధాన్యత పై అవగాహన కల్పించేందుకు అటవీ, విద్యా శాఖలు సమన్వయంతో మన దర్శిని కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు.

అటవి సంపదను కాపాడేందుకు కూడా అటవీ శాఖ ప్రత్యేక హోదా తెలుస్తుంది అలాగే హరితహారం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించేందుకు ఈ ఏడాది అగ్రో ఫార్మసీ కింద గంధం, టేకు వెదురు, సరుగుడు ,మొక్కలు పంపిణీ చేయనుంది, ప్రభుత్వపరంగా ఈ అన్ని ప్రయత్నాలకు తోడు ప్రజలంతా తెలంగాణకు హరితహారం కోసం పాటుపడి మొక్కలు నాటడం సంరక్షించడం సమీప అటవీ ప్రాంతాల రక్షణ పట్ల బాధ్యతగా వ్యవహరించడం అడవికి హాని తలపెట్టే వారి సమాచారం సమీప అధికారులకు చేరవేయడం, ప్లాస్టిక్ వ్యర్థాల కట్టడికి తోడ్పడటం పౌరులందరికీ మన బాధ్యత, అప్పుడే నిజమైన తెలంగాణకు హరితహారం కల సాకారమౌతుందని అని తెలిపారు. తొమ్మిదో విడత తెలంగాణ హరితహారం కార్యక్రమంలో ప్రజలను, భాగస్వామ్యం చేయాలని, ఉపాధి హామీ కూలీలను హరితహారం లో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. మసీదు, చర్చిలు, దేవాలయాలలో, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకి రాములు, స్పెషల్ ఆఫీసర్ ఏసీ సందీప్, ఎంపీ ఓ ఆంజనేయులు, ఏపీవో ఉమా, ఏపి ఎం సౌజన్య, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టిఏ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చారు మధ్యలో వదిలేశారు



**అనంతగిరి విశాలభారతి :** తన కూతురు డాక్టర్ చదువు ను పూర్తి చేయడానికి అవసరమయ్యే ఖర్చులను భరిస్తామని మాట ఇచ్చి మధ్యలో వదిలేశారని మండల పరిధిలోని గోల్ తండా గ్రామానికి చెందిన మాలోతు కృష్ణ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మాలోతు కృష్ణా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తన కూతురు మాలోతు ఇందు డాక్టర్ విద్యను అభ్యసించేందుకు ఇతర దేశంలో మెడికల్ సీటును కేటాయించగా తన విద్యకు లక్షల్లో ఖర్చు అవుతుందని అంత ఖర్చును తాను భరించలేక బిఆర్ఎస్ ప్రభుత్వం సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో 2018 సంవత్సరంలో రైతు సమ్మేళన సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తన సమస్యను విన్నవించగా ప్రజా సమక్షంలో కేసీఆర్ స్పందించి కృష్ణా నాయక్ కూతురు డాక్టర్ విద్యకు అయ్యే ఖర్చులను భరిస్తానని వెంటనే 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. కొంతమేరకు ప్రభుత్వాన్ని ఇచ్చిన నిధులతో డాక్టర్ విద్యను పూర్తి చేసేందుకు మాలోతు ఇందు ఇతర దేశంలో విద్యను పూర్తి చేసిందనీ అన్నారు. కానీ పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లిస్తేనే తప్ప ఉత్తీర్ణత సర్టిఫికెట్లను కాలేజి యాజమాన్యం ఇవ్వడంలేదని ఈ విషయంపై ఇచ్చిన హామీ ప్రకారం కేసీఆర్ స్థానిక మంత్రి జగదీశ్వర్ రెడ్డికి బాధ్యతలను అప్పగించగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మరో మారు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి రెండవసారి దరఖాస్తు అందజేసి ముఖ్యమంత్రి చెప్తేనే మిగిలిన నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి జగదీశ్వర్ రెడ్డి అంటున్నారని ఆయన తెలిపారు. మంత్రి కార్యాలయం చుట్టూ సంవత్సరాలు తరబడి తిరుగుతున్న తన సమస్య తీరడం లేదని ఇన్ని రోజులు హామీ నెరవేరుస్తామని చెబుతూ రోజుల తరబడి తిరుగుతున్న కూడా మిగిలిన నిధులు రావడంలేదని ఆయన విలపించారు. తన కూతురు ఇందు విద్య పూర్తయిన సర్టిఫికెట్ లేక దిక్కు తోచని స్థితిలో ఉన్నామని వాపోయారు. తన కూతురు ఇందు విద్యకు అయ్యే ఖర్చు భరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తీరా మధ్యలో చేతులెత్తేయడంతో ఏం చేయాలో పాలుపోక కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే తన కూతురు భవిష్యత్తు బాగుపడుతుందని ఆశించిన తనకు నిరాశ మిగిలిందని విద్యను పూర్తి చేసిన అర్హత లేని డాక్టర్ గా తన కూతురు మిగిలిపోయిందని ఆయన తెలిపారు. బంజారా బతుకుల్లో వెలుగులు నింపేందుకు మరో సేవలాల్ గా కేసీఆర్ ను భావించి తన సమస్యను విన్నవించామని తీరా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఇస్తానన్న డబ్బులు రావని చెప్పడంతో అదే మాట ఆరోజే చెప్పినట్లయితే తన కూతురు విద్యకు ఖర్చయ్యే ఖర్చులను తానే బిక్షం ఎత్తుకొని చదివించేవాడినని చేయలేని దానికి హామీ ఇవ్వడం ఎందుకని జగదీశ్వర్ రెడ్డినీ ప్రశ్నించగా అక్రమంగా తనపై పోలీస్ కేసు పెట్టించి అరెస్టు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా సీఎం కేసీఆర్ స్పందించి తన సమస్యను పరిష్కరించాలని తన కూతురు ఇందు అర్హత కలిగిన డాక్టర్ గా సర్టిఫికెట్లు అందే విధంగా డబ్బులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కెసిఆర్ చేసిన సహాయంతోనే తన కూతురు డాక్టర్ విద్య పూర్తి చేసిందని జీవితాంతం రుణపడి ఉండే విధంగా సహాయం చేయాలని వారు కోరారు.



# ఎస్సారెస్పీ నుండి సాగుకు నీళ్లు వదలాలి

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ విశాలభారతి:** పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి కమ్మర్ పల్లి మండలంలో పర్యటిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని అక్కడి రైతులు కలిసి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నందున చౌట్ పల్లి హన్మంత్ రెడ్డి ఎత్తి పోతల ద్వారా నీళ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు.మంత్రి అక్కడి నుండే ఎస్సారెస్పీ సీఈ సుధాకర్ రెడ్డికి ఫోన్ లో మాట్లాడి ఎస్సారెస్పీ నుండి లక్ష్మీ డి4 కెనాల్ ద్వారా శెట్ పల్లి చెరువుకి నీళ్లు ఇవ్వాలని ఆదేశించారు.తదనంతరం నిజామాబాద్ ఇరిగేషన్ సీఈ మధుసూదన్ రావుతో మాట్లాడి లక్ష్మి కెనాల్ డి4 ద్వారా శెట్ పల్లి చెరువుకు ఎస్సారెస్పీ నుండి నీళ్లు వస్తున్నందున చౌట్ పల్లి లిఫ్ట్ పంపులు సిద్ధం చేసుకొని వెంటనే నీళ్లు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# వరదలను ఎదుర్కొనేందుకు చర్యలు చేపట్టాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్.**

**భద్రాచలం విశాలభారతి :** స్థానిక ఏ ఎమ్ సి కాలనీ లో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు "అల్లాడి పాల్ రాజ్" ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాల్ రాజ్ మాట్లాడుతూ గత ఏడాది వరద బాధితులను పరామర్శించేందుకు సీఎం కేసీఆర్ భద్రాచలం వస్తే స్థానిక శాసనసభ్యుడైన పొదెం వీరయ్య కరకట్టను బలోపేతం చేయాలని, కరకట్ట ఎత్తును 15 అడుగులు పెంచి వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి స్పందించిన సీఎం కేసీఆర్ కరకట్ట ప్రతిష్టపరిచేందుకు ఇరిగేషన్ అధికారులను వెంటనే ఎస్టిమేషన్ పంపించవలసిందిగా ఆదేశించడం జరిగింది. అధికారులు కరకట్ట మరమ్మత్తులు చేసేందుకు, ఎత్తును పెంచేందుకు, స్లూయిస్ వద్ద సంపులు నిర్మించి పట్టణంలో నుంచి వచ్చే నీటిని ఎత్తిపోసేందుకు మోటార్లు, పైపులు ఇతర అవసరాల కొరకు అంచనా వ్యయ నివేదికను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కానీ ఇన్ని రోజులైనా ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా విడుదల కాకపోవడం చాలా బాధాకరం అన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం భద్రాచలం కరకట్టపై దుస్థితిపై దృష్టి సారించకపోతే గత ఏడాది కంటే ఈసారి ఇంకా ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉందని, కరకట్ట మరమ్మతులకు, వరదల శాశ్వత పరిష్కారానికి ఇస్తానన్న 1000 కోట్లు వెంటనే విడుదల చేయాలని మాలమహానాడు ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఆయన మాట్లాడారు. ఈ యొక్క సమావేశంలో మంజువాణి, సుబ్బలక్ష్మి, సుహాసిని, శాంతి రాజు, కనకం, దాసరి శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.




# కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

- **ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి రాష్ట్ర నాయకులు సురేష్ బాబు.**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూరు ముందు ఖాళీ ప్లేట్ లతో నిరసన.**

**మహబూబాబాద్ విశాలభారతి :** రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ప్రభుత్వాన్ని మాలోతు సురేష్ బాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తొర్రూరు ముందు విద్యార్థి సంఘం నాయకులు ఖాళీ ప్లేట్లతో నిరసన తెలుపుతూ ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ఏదైతే కడియం శ్రీహరి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తానని చెప్పి నేటికీ ఏడేండ్లు గడుస్తున్నా ఇప్పటికీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. దాదాపు పది కిలోమీటర్ల సుదూర ప్రాంతాల నుండి జూనియర్ కళాశాలలో చదువుకోటానికి విద్యార్థులు నానా తిప్పలు పడి కళాశాలకు వస్తే తీర మధ్యాహ్నం చూస్తే ఎండిన కడుపుల డొక్కలను చూస్తూ రోజు రోజుకి ఆవేదనకు గురి అవుతున్నారని వారు తెలిపారు. ఉదయం పూట తిని తినకుండా ఆకలితో అనేకమంది విద్యార్థులు కళాశాలకు వస్తే వారికి ఆకలి కేకలు తప్ప చదువులు ఏమాత్రం అబ్బట్లేదని వారు అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు. లేకపోతే రాష్ట్రంలోని విద్యార్థులు అందరినీ సమీకరించి ఈ ప్రభుత్వాన్ని గద్దతింపే ప్రయత్నం చేస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.వై.ఎస్.ఎస్ జిల్లా నాయకులు ధరావత్ హరీష్, మండల నాయకులు నితిన్, సంజయ్, ప్రణయ్ ,చరణ్, సతీష్ పాల్గొన్నారు.

# పార్వతమ్మ కి నివాళులర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్



**అనుముల విశాలభారతి :**
అనుముల మండలం,మదారి గూడెం గ్రామానికి చెందిన ఎమ్మెల్యే ఆఫీస్ సిస్టమ్ ఆపరేటర్ కుందారపు వెంకటేశ్వర్లు మాతృమూర్తి కుందారపు పార్వతమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.
విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పార్వతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, స్థానిక సర్పంచ్ కుందారపు సైదులు, మార్కెట్ డైరెక్టర్లు పోశం శ్రీనివాస్ గౌడ్, పొదిల్ల శ్రీను,పేరూరు సర్పంచ్ నాగరాజు,దేవస్థానం చైర్మన్ రాయనబోయిన రామలింగయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్ము సైదులు,రావుల పాటి వెంకయ్య,రామావత్ మల్లికార్జున్ తదితరులు నివాళులర్పించారు.

# పోడు భూముల్లో ఇక దర్జాగా సాగు

- తరతరాలకు జీవనోపాధి అందించే భూములను అమ్ముకోవద్దు
- పట్టాల పంపిణీకి ముందే లబ్ధిదారుల అకౌంట్లలో రైతుబంధు జమ
- గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వెల్లడి
- లబ్ధిదారులకు పట్టాల పంపిణీలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**బాల్కొండ విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం అందించిన పట్టాలతో పోడు భూముల్లో ఇకపై గిరిజనులు దర్జాగా పంటలు సాగు చేసుకోవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్ పల్లి మండలం దొమ్మర్ చౌడ్ తండాలో (డీ.సీ తండా) బుధవారం అమీర్ నగర్ తండా, సర్పంచ్ తండా,డీ.సీ తండా,కోనాపూర్ కేసి తండా, ఊప్లనాయక్ తండా,సోమిడి తండా, బిల్యానాయక్ తండా,గుడిమల్కాపూర్ తండాలకు చెందిన 190 మంది లబ్ధిదారులకు 590 ఎకరాల పోడు భూమికి సంబంధించిన పట్టా బుక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు భూముల్లో పంట సాగు చేసుకునేందుకు గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చేదన్నారు. ఇంకాపై ఎవరికీ భయపడాల్సిన, అణిగిమనిగి ఉండాల్సిన అవసరం లేకుండా భూముల హద్దులతో కూడిన సమగ్ర నక్షాతో ప్రభుత్వం పక్కాగా పట్టా పాస్ బుక్కులు అందిస్తోందని తెలిపారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. గిరిజనుల బాధలను దూరం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న పట్టాలతో లక్షలాది గిరిజన కుటుంబాలకు పోడు భూములపై యాజమాన్య హక్కులు ఏర్పడ్డాయని హర్షం వెలిబుచ్చారు.తరతరాలకు జీవనోపాధిని అందించే ఈ భూములను అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు.పోడు భూముల లబ్ధిదారులకు ప్రభుత్వం ఈ సీజన్ నుండే రైతు బంధు,రైతు బీమా పథకాలను వర్తింపచేస్తుందన్నారు.ఇందులో భాగంగా పట్టాల పంపిణీ కంటే ముందే లబ్ధిదారుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఆరు మాసాలకు ఒకసారి ఎకరానికి ఐదు వేల రూపాయలు చొప్పున డబ్బులు జమ అవుతాయని,రైతు బీమా కూడా వర్తిస్తుందని వివరించారు. ఇకపై అడవుల జోలికి వెళ్లకుండా వాటి సంరక్షణకు అడవి బిడ్డలుగా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు.విస్తారమైన అటవీ ప్రాంతం ఉన్నప్పుడే వర్షాలు అనుకూలిస్తాయని ,తద్వారా పంటలు సాగు చేసుకోగల్గుతామని అన్నారు. ఇంకను అర్హులు ఎవరికైనా పోడు పట్టాలు రానట్లయితే త్వరలోనే వారికి మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.గిరిజనుల సంక్షేమానికి,తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు,రైతు బీమా,సేద్యానికి 24 గంటల విద్యుత్ సరఫరా వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు.ప్రతి తండాకు సీసీ రోడ్లు,బిటి రోడ్లు నిర్మిస్తున్నామని,ఇంటింటికి కుళాయిల ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నామని,ఆసరా పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తున్నామని అన్నారు. అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన సాగిస్తున్న తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, కమ్మర్ పల్లి ఎంపీపీ గౌతమి,జెడ్పిటిసి రాధ,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుణవీర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.




# ప్రైవేటు పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

- **పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాల**
- **పిడిఎస్ యు**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**ను

**మహబూబాబాద్ విశాలభారతి :** ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని గార్ల మండల పిడిఎస్యు కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. గార్ల ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తమకు ఇష్టం వచ్చిన ధరలకు పేద విద్యార్థులకు అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నాని అన్నారు. విద్యార్థులు పుస్తకాలు కొనలేక చదువు అందని ద్రాక్ష గా మారింది అన్నారు. ఏం.ఈ.ఓ పత్రిక ప్రకటన ఇచ్చిన వాటిని పట్టించుకోకుండా పుస్తకాలు అమ్ముతున్నారు. తక్షణమే ప్రైవేటు పాఠశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ విషయంపై డీ.ఈ.ఓ స్పందించి ప్రవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలనీ, పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం, గణేష్, మహేందర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకులలో రైతుల ఖాతాలకు వేసిన లాక్ లను వెంటనే తొలగించాలి

- **బెల్లంకొండ సత్యనారాయణ**
- **రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**

**నడిగూడెం విశాలభారతి :** బ్యాంకులలో రైతు ఖాతాలకు నగదు బదిలీ కాకుండా వేసిన లాకులను వెంటనే తొలగించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. బుధవారం
తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ఎదుట నిరసన ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రశేఖర రావు ఎన్నికల వాగ్దానంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి అమలు చేయకపోవడం సోషనీయమన్నారు. నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా నాయకులు బూత్కూర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి రైతు రుణమాఫీ చేయాలని రైతు ఖాతాలకు వేసిన లాకుని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బృందావనం పురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతులు పుట్ట చంద్రయ్య, దాసరి రవి, కంభంపాటి శ్రీను, కాసాని గోపాలకృష్ణ, బొడ్డు నగేష్, పుల్లయ్య, గునుగుంట్ల బిక్షం, తిరపయ్య, రామ్ రెడ్డి, శ్రీరాములు బిక్షం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ కళాశాలగా మార్చాలి




**సూర్యాపేట విశాలభారతి :** సూర్యాపేట జిల్లా కేంద్రాల్లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ ప్రభుత్వ కళాశాలగా పి.డి. ఎస్. యు కళాశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పి. డి. ఎస్. యు నాయకులు పోలేబోయిన కిరణ్ మాట్లాడుతూ అమరావతి వెంకట నరసయ్య 82 ఎకరాలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ కి ఇచ్చారు. ఈ కళాశాల 1971 లో ప్రారంభమై 52 సంవత్సరాలుగా నేటికీ నడుస్తున్న కళాశాల స్థలంను ఇతర విద్యాసంస్థలకు వాడడం వలన భవిష్యత్తులో డిగ్రీ చదువుతున్నటువంటి విద్యార్థులకు తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఉన్నది. కళాశాలలో ఒక సంవత్సరానికి దాదాపు గా 1600 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంత విద్యార్థులు పై చదువులు చదువుతున్న సందర్భాలలో డిగ్రీ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని పెట్టడం మూలంగా పేద బడుగు బలహీన విద్యార్థులు ఫీజులు కట్టలేనటువంటి పరిస్థితిలో చదువుకు దూరం అవుతున్నారు . సూర్యాపేటకు చుట్టుముట్టు 40 నుండి 50 కిలోమీటర్ల దూరం నుంచి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ కళాశాలలో చదువు కోసం వస్తున్నారు. కావున తక్షణమే ప్రభుత్వం, జిల్లా మంత్రి గారు చొరవ తీసుకొని కళాశాలను ప్రభుత్వ కళాశాల గా ఏర్పాటుచేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పై చదువుల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. డి. ఎస్. యు డివిజన్ సహాయ కార్యదర్శి బట్టిపల్లి పరమేష్, వేణు, ప్రశాంత్, సిద్ధు, మహేష్, వీరు రజింత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా

- ఎక్కడపడితే అక్కడ ఇసుక నిలువలు
- సామాన్యుడు ఇంటి నిర్మాణానికి అధిక ధరలతోకరువైన ఇసుక
- ట్రాక్టర్ రవాణా తోనే లక్షలాది రూపాయలు గడిస్తున్న ఇసుక దందా వ్యాపారస్తులు



**భద్రాచలం విశాలభారతి :** భద్రాచలం సరిహద్దు ప్రాంతంలో గల గుండాల ఇసుక ర్యాంపు నుంచి అక్రమంగ ఇసుక ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ ఎక్కడపడితే అక్కడ ఇసుక నిలువలు చేపడుతూ పేరుకి ఆంధ్ర పంచాయతీ గుండాల ర్యాంపు అయినా భద్రాచలంలో ఇసుకను అధిక రేట్లకు విక్రయిస్తూ ఎక్కడపడితే అక్కడ ఇసుక నిల్వలను ఉంచి సామాన్యుడికి ఇంటి నిర్మాణానికి కరువయ్యేవిధంగా ఇసుకను అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తూ ఇసుక వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు భద్రాచలం పురుషోత్త పట్నం రోడ్డు నుంచి ఇటువైపు భద్రాచలం వచ్చే దారిలో గల సెయింట్ ఆన్స్ స్కూలు పరిసర ప్రాంతంలో ఇసుకను నిలువచేసి భద్రాచలం పట్టణంలో ఎటువంటి ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా ఇసుకను విక్రయిస్తూ అధికారుల కళ్ళకు గంతలు కడుతూ జోరుగా దందా సాగిస్తున్నారు ఇసుక రవాణా చేసే సమయంలో కనీసం ట్రాక్టర్ పై ఒక టార్పల్ కప్పి రవాణా చేయకుండా ఇష్టారాజ్యంగా ట్రాక్టర్ను అధిక లోడుతూ నింపి దుమ్ము లేచే విధంగా వెనకాల ప్రయాణించే ప్రయాణికుల కళ్ళల్లో ఇసుక పడేవిధంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం గమనార్హం ఇటువంటి అక్రమ వ్యాపారాలను అరికట్టే ప్రయత్నం చేయాలని దళిత ప్రజా సంఘాల గిరిజననేతలు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.






# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలి

**నడిగూడెం విశాలభారతి :** ప్రతి విద్యార్థి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నడిగూడెం ఎస్ఐ జగన్నాథం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు సి టీం, సైబర్ నేరాలపై పోలీస్ కళా బృందంచే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ యస్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇన్చార్జి సూర్యాపేట డిఎస్పి పరికే నాగభూషణం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల పట్ల,విద్యార్థులు, మహిళలు అవగాహన, కలిగి ఉండాలని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రత రక్షణ కొరకు 100 డైల్, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాలు , టోల్ ఫ్రీ నెంబర్ 1930 , సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల పై , విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై ఆట, పాటల ద్వారా విద్యార్థినిలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట షీటీం ఏఎస్ఐ పాండు నాయక్, పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వసంత , షీ టీం సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ యాల్లారెడ్డి , పోలీస్ సిబ్బంది, వీరబాబు, భాస్కర్, వెంకటేశ్వర్లు,నరేష్, యస్ యన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి సినిమా
గురువారం, 06 జూలై 2023, హైదరాబాద్
CINEMA

# బ్రో ను USAలో రిలీజ్ చేయనున్న పీపుల్ సినిమాస్



పవన్ కళ్యాణ్ ,సాయిధరమ్ తేజ్ ల కాంబినేషన్ లో పి.సముద్రఖని దర్శకత్వంలో చేస్తున్న సినిమా "బ్రో". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మరియు సహనిర్మాత వివేక్ కూచిబొట్ల నిర్మిస్తున్నారు. తమిళ్ లో సూపర్ హిట్ అయిన ఈ సినిమాకు తెలుగులో మాటలమాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే & డైలాగ్స్ ను అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సినిమాపై భారీ అంచనాలను పెంచుతుంది. "బ్రో" ఫస్ట్ లుక్ కి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ ఫస్ట్ లుక్ తో వింటేజ్ పవన్ కళ్యాణ్ ని చూపిస్తూ అభిమానులకు మంచి సర్ప్రైజ్ ఇచ్చింది చిత్రబృందం. రీసెంట్ గా రిలీజైన టీజర్ కి కూడా అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ తో దూసుకెళ్తుంది ఈ టీజర్. "బ్రో" సినిమా జులై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది అని చిత్ర బృందం ఇదివరకే అధికారికంగా ప్రకటించింది. ఎన్నో అంచనాలను క్రియేట్ చేసిన ఈ "బ్రో" చిత్రాన్ని Usa లో "పీపుల్ సినిమాస్" రిలీజ్ చేయనుంది.

# #RKFI52 లో కమల్ హాసన్



సక్సెస్ ఫుల్ డైరెక్టర్ హెచ్.వినోద్ దర్శకత్వంలో RKFI ప్రొడక్షన్ నంబర్ 52ని ప్రజంట్ చేస్తోంది. ప్రముఖ తారాగణం, సిబ్బందితో కూడిన ఈ చిత్రం వారి గత బ్లాక్‌బస్టర్ 'విక్రమ్' తర్వాత RKFI నుండి మరపురాని చిత్రాల్లో ఒకటిగా ఉంటుందని భరోసా ఇస్తుంది. దిగ్గజ నటుడు, దర్శకుడు , నిర్మాత కమల్ హాసన్ మాట్లాడుతూ ఎంటర్ టైన్‌మెంట్ పరిశ్రమలో ఎన్నో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కొత్త ప్రతిభని స్వీకరించడం, ఉన్నత వినోద విలువలతో నాణ్యమైన చిత్రాలను రూపొందించడానికి సహకరించడం అత్యవసరం. నేను నా అనుభవాన్ని పంచుకోవడానికి, అలాగే కొత్త విషయాలను తెలుసుకోవడానికి నెక్స్ట్ జనరేషన్ ప్రతిభావంతులతో కలసి పని చేయడానికి ఎదురుచూస్తున్నాను. వినోద్ సృజనాత్మకత, కంటెంట్ పట్ల నిబద్ధత కలిగివున్న దర్శకుడు. కమర్షియల్‌గా సక్సెస్ తో పాటు సామాజిక ప్రాధాన్యత ఉన్న సినిమాలు తీశారనే పేరు తెచ్చుకున్నారు. RKFI 52 కూడా ఇలాంటి కలయికలోనే ఉంటుంది. చిత్రానికి ఈ కథ అందిస్తున్నందుకు చాలా ఎక్సయిటెడ్ గా వున్నాను'' అన్నారు. దర్శకుడు హెచ్.వినోద్ తన ఆనందాన్ని పంచుకుంటూ, "ఇది నాకు ప్రత్యేకమైన ప్రాజెక్ట్, ఉలగనాయగన్ కమల్ హాసన్ తో కలిసి పనిచేయడం , KH 233 (RKFI 52) కోసం ఆయన కథ అందించడం నాకు చాలా ఆనందంగా ఉంది. కమల్ సర్ సినిమాలు చూస్తూ ఎన్నో అంశాలు నేర్చుకోవచ్చు. ఆయన మానవతా ఆలోచనలు, సామాజిక స్పృహ,చేపట్టిన ప్రతి పనిలో రాణించాలనే తపన నిజంగా స్ఫూర్తిదాయకమైనవి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులని ఆకట్టుకునే ప్రత్యేకమైన , ఆకర్షణీయమైన కథకి జీవం పోయడం మా లక్ష్యం'' అన్నారు. RKFI ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాలని నిర్మిస్తోంది. మణిరత్నం దర్శకత్వంలో ఉలగనాయగన్ కమల్ హాసన్ నటిస్తున్న KH 234, శివ కార్తికేయన్ , సాయి పల్లవి నటిస్తున్న RKFI 51, శిలంబరసన్ ప్రధాన పాత్రలో RKFI 56 చిత్రాలు రూపొందుతున్నాయి.


# రెడీ అయిన రాజుగారి కోడిపులావ్




ఏఎమ్ఎఫ్, కోన సినిమా బ్యానర్లపై అనిల్ మోదుగ, శివ కోన సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం "రాజు గారి కోడిపులావ్" కుటుంబ కథా 'వి'చిత్రం అనేది శీర్షిక. ఈ సినిమాకు శివ కోన దర్శకత్వం వహిస్తున్నారు. రాజుగారి కోడిపులావ్ చిత్రం నుంచి విడుదల పాటలు, వీడియోలు మూవీ లవర్స్ అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకొన్నాయి. 'రాజు గారి కోడిపులావ్' చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ ముగించుకుని జూలై 29న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలకు ముస్తాబు అవుతోంది. వైవిధ్యభరితంగా, ఎంతో వినూత్నంగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. సోషల్ మీడియా నలుమూలల్లో ఎక్కడ చూసినా ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ల హడావిడి జరుగుతోంది. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులకు భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. త్వరలోనే 'రాజు గారి కోడిపులావ్' చిత్ర ట్రైలర్ విడుదల కానుంది దీంతో ఈ చిత్రంపై మరిన్ని భారీ అంచనాలు ఏర్పడనున్నాయి. నిర్మాతగా, డైరెక్షన్ బాధ్యతలు వహిస్తూనే శివ కోన ఈ చిత్రంలో డ్యాని పాత్రలో నటించారు. అలాగే అందరికి సుపరిచితుడు అయిన బుల్లితెర మెగాస్టార్ గా పేరున్న ఈటీవీ ప్రభాకర్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వీరితోపాటు నేహా దేశ్ పాండే, కునాల్ కౌశల్, ప్రాచీ కెథర్, రమ్య దేష్, అభిలాష్ బండారి తదితరులు నటిస్తున్నారు. ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేసి థియేటర్లో సీట్ల అంచున కూర్చోబెట్టే ఎన్నో అద్భుతమైన సన్నివేశాలు ఉన్నాయని, ఈ సినిమా ఔట్ పిట్ పై మేకర్స్ ఎంతో నమ్మకంతో ఉన్నారు. నిర్మాణాంతర పనులన్నీ ముగించుకొని 'రాజు గారి కోడిపులావ్' చిత్రం జూలై 29న విడుదలై, ప్రేక్షకులను విపరీతంగా అలరిస్తుందని మేకర్స్ బలంగా నమ్ముతున్నారు.

## మహేశ్‌బాబు కూతురా మజాకా..

# ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో తారలా సితార!



సూపర్‌స్టార్ మహేశ్‌బాబు గారాలపట్టి సితార .. తండ్రికి తగ్గ కూతురు. సోషల్ మీడియాలో సూపర్ యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాలో ఆమెకు ఫాలోయింగ్ కూడా ఎక్కువే. ఇటీవల 'సారంగదరియా' పాటకు డ్యాన్స్ చేసి వారెవ్వా అనిపించింది.
ఇక పీఎంజే జువెలరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా సితార వ్యవహరిస్తోంది. సితార చేస్తున్న తొలి యాడ్‌ను మూడు రోజులు షూట్ చేశారని సమాచారం. ఈ నేపథ్యంలో సితార చేసిన తొలి కమర్షియల్ యాడ్‌ను 'సితార కలెక్షన్స్' పేరుతో అమెరికాలోని న్యూయార్క్ సిటీలో ప్రఖ్యాత టైమ్ స్క్వేర్‌పై ఆవిష్కరించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. లిటిల్ ప్రిన్సెస్ యాడ్‌ను టైమ్ స్క్వేర్‌పై చూసి మహేశ్ అభిమానులు సంతోషపడుతున్నారు.

# 'బలగం'కు 100 అంతర్జాతీయ అవార్డులు



స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో రూపొందిన ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బలగం'. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్ హీరో హీరోయిన్లుగా నటించారు. ప్రేక్షకుల హృదయాలతో పాటు విమర్శకులు ప్రశంసలు అందుకున్న 'బలగం' సినిమా థియేటర్స్‌లో కలెక్షన్స్ పరంగా సెన్సేషన్ క్రియేట్ చేయటమే కాకుండా ఓటీటీలోనూ రికార్డ్స్ క్రియేట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అంతర్జాతీయంగా ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. తాజాగా 'బలగం' సినిమా ఓ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. ఒకటి రెండు కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాల్లోని ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శింపబడి 100కి పైగా అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది. తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను హృద్యంగా తెరకెక్కించిన తీరు అంతర్జాతీయంగా ప్రేక్షకుల మెప్పును పొందేలా చేసింది. ఇందులో నటీనటులు అద్భుతంగా నటించారు. దానికి తోడు చక్కటి సాంకేతికత తోడు కావటంతో సినిమా అందరి హృదయాలను కదిలించింది. అంతర్జాతీయంగా ఎన్నో విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుందీ చిత్రం. ఇప్పుడు 'బలగం' సినిమా అంతర్జాతీయంగా 100 అవార్డులను సొంతం చేసుకోవటంపై మేకర్స్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ''ఇదొక అద్భుతమైన మరుపురాని ప్రయాణం. ఇది వరకు మన సినిమాలు 100 రోజులు.. 100 సెంటర్స్.. 100 కోట్లు కలెక్ట్ చేయటం వంటి రికార్డులను సాధించాయి. ఇప్పుడు 100 అంతర్జాతీయ అవార్డులను సాదించటంతో బలగం సినిమా ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది'' అన్నారు.

## ఇస్మార్ట్ బ్యూటీ క్యూట్

# అందాల ఆరబోత



సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమా తో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా ఈ అమ్మడు మొదటి సినిమా తోనే కమర్షియల్ గా సక్సెస్ ను దక్కించుకుంది. అంతే కాకుండా ఒక మంచి హీరోయిన్ ఇండస్ట్రీకి దక్కింది అంటూ మీడియా సర్కిల్స్ మరియు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరిగేలా చేసింది. రామ్ హీరోగా పూరి దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన నభా నటేష్ ఓ భారీ కమర్షియల్ సక్సెస్ ను దక్కించుకుంది. కానీ ఆ వెంటనే కరోనా కారణంగా ఈమె కు ఆశించిన స్థాయి లో ఆఫర్లు రాలేదు. ప్రస్తుతం ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొత్త సినిమాలకు కమిట్ అయిన దాఖలాలు కనిపించడం లేదు. సినిమాల్లో నటించకున్నా కూడా సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియోల కారణంగా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంది. అందాల ముద్దుగుమ్మ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ మరో సారి తన క్యూట్ అందాల ప్రదర్శన చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నభా నటేష్ స్కిన్ షో చేసినా... నార్మల్ గా ఉన్నా కూడా అభిమానులు మరియు ప్రేక్షకులు సర్ ప్రైజింగ్ గా ఆమె ఫోటోలను తెగ షేర్ చేస్తూ ఉన్నారు. ఈ ఫోటోల్లో పెద్దగా స్కిన్ షో లేకున్నా కూడా క్యూట్ గా అందంగా కూల్ గా ఉందంటూ కామెంట్స్ చేస్తూ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.